
# ఎల్లో సింగం
YELLOW SINGAM
డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి
సంపుటి: 1 | సంచిక: 251 | పేజీలు 12 | వెల 4/- | శనివారం 13 సెప్టెంబర్ 2025


# భావితరాల కోసమే విజన్



- నేడు నిర్ణయాలు.. రేపటి విజయాలు
- స్వర్ణాంధ్ర 2047.. చంద్రబాబు దిశానిర్దేశం
- భవితరాల కోసమే విజన్.. పాలనలో దిశ, ప్రజలకు భరోసా
- ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ అభివృద్ధి అన్‌స్టాపబుల్
- అమరావతి అభివృద్ధి నిలకడగా, పోలవరం 2027లో పూర్తి
- సాగునీటి శక్తితో రాయలసీమలో అభివృద్ధి రికార్డు
- పీపీపీ మోడల్‌లో మెడికల్ కాలేజీలు
- ఇంటిదగ్గరే హెల్త్‌కేర్.. 'సంజీవని'తో ఆరోగ్య విప్లవం
- వికసిత్ భారత్ 2047.. స్వర్ణాంధ్ర లక్ష్యంగా అడుగులు
- తెలుగు ప్రజల పాత్ర జాతీయ స్థాయిలో కీలకం
- వే 2 న్యూస్ కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

*"భవిష్యత్ తరాల కోసం నేడు ఆధునిక ఆంధ్రప్రదేశ్‌కు బలమైన భవనాన్ని నిర్మించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర-2047 విజన్‌ను ఆవిష్కరించారు. పాలన అంటే వాగ్దానాలు కాదు, కార్యాచరణతో భవిష్యత్తును తీర్చిదిద్దడమేనని మరోసారి ఆయన స్పష్టం చేశారు. అమరావతి మళ్లీ అభివృద్ధి పంథాలోకి, పోలవరం పనులు తిరిగి వేగం పట్టగాటెక్నాలజీతో ఇంటిదగ్గరే హెల్త్‌కేర్, పీపీపీ ద్వారా మెడికల్ కాలేజీలు, సాగునీటి ప్రణాళికలతో రాయలసీమ అభివృద్ధి బాటలోకి దూసుకుపోతుండటం సీఎం విజన్‌కు నిదర్శనం. 'వికసిత్ భారత్ 2047'ను సమాంతరంగా అనుసరించేలా 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యాన్ని నిర్దేశించి రాష్ట్రాన్ని గొప్ప శిఖరాలకు తీసుకెళ్లే మార్గాన్ని సీఎం చంద్రబాబు నిర్ధిష్టంగా చూపిస్తున్నారు."*

## డయేరియా బాధితులను పరామర్శించిన మంత్రి నారాయణ




న్యూ రాజరాజేశ్వరి పేటలో ఇంటింటికీ పర్యటన
నీటి నమూనాలపై పరీక్షలు.. చర్యలకు సిద్ధం
మెడికల్ క్యాంప్‌లో బాధితులకు భరోసా
అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం

## విద్యార్థులకు గొట్టిపాటి గిఫ్ట్

- అద్దంకిలో 6-10వ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్లు
- పీ4 పథకంలో భాగంగా 205 సైకిళ్ల పంపిణీ
- వచ్చే నాలుగు నెలల్లో పూర్తిగా పంపిణీ హామీ
- సిఎంఆర్ఎఫ్ చెక్కులుగా రూ.1.18 కోట్లు పంపిణీ
- నూతన హెల్త్ పాలసీ రాష్ట్రానికి మైలురాయి




## చెత్తరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం

- అక్టోబర్ 2లోపు 85 లక్షల టన్నుల చెత్త తొలగింపు
- వ్యర్థాలు-విద్యుత్ : ఎనర్జీ ప్లాంట్లకు శ్రీకారం
- ప్రతి ఇంటికీ శుద్ధమైన తాగునీరు లక్ష్యం
- స్వచ్చాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణస్వీకారంలో మంత్రి నారాయణ

# భవితరాల కోసమే విజన్

- నేడు నిర్ణయాలు.. రేపటి విజయాలు
- స్వర్ణాంధ్ర 2047.. చంద్రబాబు దిశానిర్దేశం
- భవితరాల కోసమే విజన్.. పాలనలో దిశ, ప్రజలకు భరోసా
- ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ అభివృద్ధి అన్‌స్టాపబుల్
- అమరావతి అభివృద్ధి నిలకడగా, పోలవరం 2027లో పూర్తి
- సాగునీటి శక్తితో రాయలసీమలో అభివృద్ధి రికార్డు
- పీపీపీ మోడల్‌లో మెడికల్ కాలేజీలు
- ఇంటిదగ్గరే హెల్త్‌కేర్.. 'సంజీవని'తో ఆరోగ్య విప్లవం
- వికసిత్ భారత్ 2047.. స్వర్ణాంధ్ర లక్ష్యంగా అడుగులు
- తెలుగు ప్రజల పాత్ర జాతీయ స్థాయిలో కీలకం
- వే 2 న్యూస్ కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




**అమరావతి, సెప్టెంబర్ 12(ఎల్లో సింగం) :** రాష్ట్ర అభివృద్ధి కోసం విజన్ కల్పన చేయటంతో పాటు దాన్ని సుసాధ్యం చేసే దిశగా పనిచేయాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. భవిష్యత్ తరాల కోసమే విజన్‌ను రూపొందించి అమలు చేస్తున్నామని.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఇది తన బాధ్యత అని స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో వికసిత్ భారత్-2047 అమలు చేస్తుంటే రాష్ట్రంలో స్వర్ణాంధ్ర-2047 విజన్ సిద్ధం చేసి అమలు చేస్తున్నామని వెల్లడించారు. శరీరానికి పోషకాలు ఎంత అవసరమో సమాజానికి మంచి పాలసీల అవసరం అంతే ఉందని సీఎం అన్నారు. వచ్చే 22 ఏళ్లలో మన రాష్ట్రం ఎక్కడ ఉండాలన్న అంశాన్ని నిర్దేశించేందుకే విజన్ రూపొందించి అమలు చేస్తున్నట్టు వివరించారు. అమరావతిలో శుక్రవారం వే 2 న్యూస్ కాంక్లేవ్‌కు హాజరైన ముఖ్యమంత్రి వేర్వేరు అంశాలపై అభిప్రాయాలను వ్యక్తీకరించారు. వచ్చే దశాబ్ద కాలంలో ఏపీ ఎలా ఉండబోతోందన్న అంశాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..."రాష్ట్రంలోని స్టేక్ హెూల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం. 25 ఏళ్ల క్రితం భారతీయులకు సరైన గుర్తింపు లేని సమయంలో తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి భారతదేశం అభివృద్ధి అన్‌స్టాపబుల్‌గా మారింది. 2038 నాటికి భారత దేశం నెంబర్-1 అవుతుంది. ఇందులో తెలుగు వారి పాత్ర ప్రధానంగా ఉండాలని భావిస్తున్నాను. ఈ ఏడాది..గతేడాది డబుల్ డిజిట్ గ్రోత్ సాధించగలిగాం. 2028-29 నాటికి రూ. 29,29,402 కోట్ల మేర జీఎస్డీపీ సాధించగలం. 2029-2034 నాటికి రూ. 57,21,610 కోట్ల జీఎస్డీపీ సాధించేలా ప్రణాళికలు రూపొందించాం. దీన్ని సాధించే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంటుంది. 2028-29 నాటికి తలసరి ఆదాయాన్ని రూ.5,42,985 సాధిస్తాం. 2029-2034 నాటికి తలసరి ఆదాయం రూ.10.55 లక్షల కోట్ల సాధించగలం. ఇదేమీ అసాధ్యం కాదు...నిర్దిష్టమైన ఆలోచనతోనే ప్రణాళికలు వేశాం. దీనికి సంకల్పంతో పాటు మెగా డ్రీమ్స్ ఉండాలి. విజన్ 2020 సాకారం అయ్యాక కూడా విజన్ డాక్యుమెంట్లపై ఇంకా అనుమానాలు సరికాదు. భారత్ లాంటి దేశాల్లో సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమాతరంగా అమలు చేయాలి.

సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమం చేస్తున్నాం... అభివృద్ధికి అదే తరహాలో నిధులిస్తున్నాం. రాజకీయాలు అవసరమే కానీ...సమాజం గురించే ఆలోచించాలి. రాజకీయాలే ఆలోచించి ఉంటే హైదరాబాద్ అభివృద్ధి జరిగేది కాదు.. విద్యుత్ సంస్కరణలు వచ్చేవి కావు. సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలి. 1994లో చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నాను. ఇప్పుడు సంపద సృష్టిస్తున్నాం..పేదలకు అందిస్తున్నాం. ప్రజలందరికీ ప్రయోజనం కలిగేలా మంచి పబ్లిక్ పాలసీలు తీసుకువచ్చాం" అని ముఖ్యమంత్రి అన్నారు.

## మూడేళ్లలో అమరావతి ఇన్‌ఫ్రా పనులు-2027 డిసెంబర్‌కు పోలవరం పూర్తి

ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశ అభివృద్ధి అన్ స్టాపబుల్ అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రపంచంలోని వివిధ దేశాల్లో సంక్షోభాలు వస్తున్నాయని.. నేపాల్, బంగ్లాదేశ్, ఫ్రాన్స్ ఇలా చాలా దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు చూస్తున్నామని సీఎం వ్యాఖ్యానించారు. సుస్థిరతకు, నాయకత్వానికి మారుపేరు భారతదేశమేనని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా సంస్కరణలు ప్రారంభించి అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని వికేంద్రీకరించామని అన్నారు. దీనిపై మాట్లాడుతూ.. "విశాఖ, అమరావతి, విజయవాడ, తిరుపతి వంటి నగరాల అభివృద్ధిపై దృష్టి పెడుతున్నాం. సేవల రంగం ద్వారా ఎక్కువ గ్రోత్ సాధించేలా చర్యలు చేపడుతున్నాం. అమరావతిలో ప్రారంభించిన ప్రతి పని రాబోయే మూడేళ్లల్లో పూర్తి అవుతుంది. రూ.50 వేల కోట్ల విలువైన మౌలిక వసతుల పనులు పూర్తి అవుతాయి. ప్రధాని చేతుల మీదుగా ఇవి ప్రారంభం అవుతాయి. 2019లో గెలిచి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తి అయ్యేది. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల డయాఫ్రం వాల్ దెబ్బతింది. అధికారంలోకి వచ్చాక పోలవరంపై దృష్టి పెట్టాం. 2027 డిసెంబరు నాటికి పోలవరం పూర్తి చేస్తాం. కియా ఫ్యాక్టరీ కోసం గొల్లపల్లి రిజర్వాయరును ఒక్క ఏడాదిలో పూర్తి చేసి నీరిచ్చాం. హంద్రీ-నీవా ప్రాజెక్టు కాల్వల విస్తరణ పనులు కేవలం 100 రోజుల్లో పూర్తి చేసి నీరు ఇచ్చాం." అని సీఎం అన్నారు.

## అమరావతి అభివృద్ధి అక్కడితో ఆగదు

"అమరావతిలో మొత్తం ప్రైవేట్ భూములే. హైటెక్ సిటి రాక ముందు హైదరాబాద్ లో ఎకరం రూ. 1 లక్ష ఉండేది...ఇప్పుడు రూ.100 కోట్లకు చేరింది. పరిశ్రమలు, రహదారుల లాంటి అభివృద్ధి జరిగితే భూమి విలువ పెరుగుతుంది. అమరావతి రైతుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు. అమరావతి అభివృద్ధి నిరంతరం. అభివృద్ధిని కొంత మేరకే పరిమితం చేస్తే... అమరావతి ఓ చిన్న మున్సిపాల్టీగా మిగిలిపోతుంది. హైదరాబాద్ తరహాలో అమరావతి కూడా గుంటూరు-విజయవాడ-తెనాలి తదితర ప్రాంతాలు కలిసి మహానగరంగా రూపొందుతుంది. భూములిచ్చిన వారిని ఆదుకుంటాం. విస్తరణ విషయంలోనూ ఏ మాత్రం ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేస్తాం. ఇప్పుడు ఉండే భూమి ఇప్పటికే సరిపోతుంది. భవిష్యత్ అవసరాల మేరకు రైతులతో మాట్లాడి అమరావతిని అభివృద్ధి చేస్తాం. అమరావతిలో 2026 జనవరికి క్వాంటం వ్యాలీ అందుబాటులోకి వస్తుంది. ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్‌కు అవసరమైన అనుబంధ సంస్థలు పెట్టుబడులతో ముందుకు వచ్చాయి. అలాగే జాతీయ, అంతర్జాతీయ ప్రముఖ విద్యా సంస్థలు కొన్ని ఉన్నాయి. మరికొన్ని రాబోతున్నాయి." అని ముఖ్యమంత్రి తెలిపారు.

## భూమి ఇస్తే మెడికల్ కాలేజీ కట్టినట్టేనా..?

మెడికల్ కళాశాలకు భూమి మాత్రమే ఇచ్చి నిర్మాణం పూర్తి అయినట్టుగా కొందరు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించిన సీఎం..పీపీపీ విధానంలో వీటిని నిర్మించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. కాలేజీలను ఎక్కడా ప్రైవేటుకు అప్పగించటం లేదని స్పష్టం చేశారు. ఇంజనీరింగ్ కాలేజీల విషయంలో నాడు నేను తీసుకున్న నిర్ణయాల వల్లే రైతు కూలీల పిల్లలు సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు అయ్యారని అన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని..వైద్య విద్యార్థులకు, వైద్య సేవలకు ఇబ్బంది రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఒకటికి వందసార్లు ఆలోచన చేసే ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. సంజీవని ద్వారా సాంకేతికతతో అందరికీ ఆరోగ్యాన్ని అందించేలా ప్రాజెక్టును అమలు చేస్తున్నామని అన్నారు. త్వరలోనే రాష్ట్రమంతటా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వైద్య చికిత్సలు ఇంటెన్సివ్ కేర్‌లో కాకుండా ఇంటిదగ్గరే అందేలా సాంకేతికత తీసుకువస్తున్నామన్నారు. పోలవరం బనకచర్ల లింకుపై అడిగిన సీఎం ప్రశ్నకు సమాధానమిస్తూ .. గతంలో ట్యాంకర్లల్లో నీళ్లు తీసుకెళ్లాల్సిన పరిస్థితి రాయలసీమలో ఉండేదని.. ఇప్పుడు హంద్రీనీవాతో నీళ్లు ఇచ్చాక పరిస్థితి మారిందని అన్నారు. నీళ్లు ఇచ్చిన తర్వాత గోదావరి జిల్లాలతో పోలిస్తే అనంతపురం జిల్లానే జీఎస్డీపీలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఉద్యాన పంటల వల్లే ఇది సాధ్యమైందన్నారు. కేవలం సముద్రంలో వృధాగా పోయే జలాలను మాత్రమే బనకచర్లకు వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. అలాగే పీ4 ద్వారా పేదరికం లేని సమాజంతో పాటు ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకే నిరంతరం శ్రమిస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.





# చెత్తరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం: మంత్రి నారాయణ

- అక్టోబర్ 2లోపు 85 లక్షల టన్నుల చెత్త తొలగింపు
- వ్యర్థాలు-విద్యుత్.. ఎనర్జీ ప్లాంట్లకు శ్రీకారం
- ప్రతి ఇంటికీ శుద్ధమైన తాగునీరు లక్ష్యం
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణస్వీకారంలో మంత్రి నారాయణ




**విజయవాడ, సెప్టెంబర్ 12(ఎల్లో సింగం):** చెత్త రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దడమే తన లక్ష్యమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం అట్టహాసంగా జరిగిన స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా డైరెక్టర్లను అభినందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛభారత్‌కు అనుగుణంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటైందన్నారు. స్వచ్ఛమైన తాగు నీటి సరఫరా, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ ప్రజలకు ఎంతో కీలకమైందన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో 90 శాతం అమలు చేశామని, ఆర్థిక ఇబ్బందులున్నా....స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. 85 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్‌ను ఏడాదిలోగా తొలగించాలని సీఎం చంద్రబాబు తనను ఆదేశించారని.. అందులో భాగంగా ఇప్పటివరకూ 81 లక్షల టన్నుల చెత్త తొలగించామన్నారు.

సీఎం చంద్రబాబు ఇచ్చిన టార్గెట్ అక్టోబర్ రెండో తేదీకి ముందుగానే 85 లక్షల టన్నులు తొలగిస్తామన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో మున్సిపాలిటీల్లో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో 10 వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌లు ఏర్పాటు చేయాలని 2014 లో నిర్ణయించుకున్నామన్నారు. ఇప్పటికే ఉన్న రెండు ప్లాంట్ లకు అదనంగా త్వరలో కొత్తగా ఆరు ప్లాంట్ ల నిర్మాణం ప్రారంభం కాబోతున్నాయని స్పష్టం చేశారు. ఈ ప్లాంట్‌లు అందుబాటులోకి వస్తే ప్రతి రోజూ వచ్చే 7000 టన్నుల చెత్తలో 6500 టన్నుల చెత్త విద్యుత్ గా మారబోతుందని వెల్లడించారు. ఇదే జరిగితే దేశంలోనే ఏపీ నెంబర్ వన్ అవుతుందని తెలిపారు. రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటి నుంచి వచ్చే నీటిని ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ద్వారా బయటకు పంపిస్తామన్నారు. మున్సిపాలిటీలు, పంచాయతీల్లో డ్రైనేజీల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని..రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికీ 100 శాతం స్వచ్ఛమైన తాగునీరు కుళాయిల ద్వారా అందిస్తామన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్, డైరెక్టర్లు, అధికారులతో కలిసి స్వచ్ఛ ఏపీ దిశగా పనిచేస్తారని మంత్రి నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, అధికారులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు .

# విద్యార్థులకు గొట్టిపాటి గిఫ్ట్

- అద్దంకిలో 6-10వ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్లు
- పీ4 పథకంలో భాగంగా 205 సైకిళ్ల పంపిణీ
- వచ్చే నాలుగు నెలల్లో పూర్తిగా పంపిణీ హామీ
- రూ.1.18 కోట్లు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
- నూతన హెల్త్ పాలసీ రాష్టానికి మైలురాయి
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అద్దంకి, సెప్టెంబర్ 12(ఎల్లో సింగం):** రానున్న సంక్రాంతి పండుగ నాటికి అద్దంకి నియోజకవర్గంలోని ప్రతీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేస్తామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. శుక్రవారం నాడు బాపట్ల జిల్లా జే. పంగలూరు మండలంలోని బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు 205 సైకిళ్లను ఉచితంగా మంత్రి గొట్టిపాటి అందించారు. మేఘా కంపెనీతో పాటు నెదర్లాండ్స్‌కు చెందిన మోర్ ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధులతో పీ4 పథకంలో భాగంగా ఈ సైకిళ్లను విద్యార్థులకు ఉచితంగా అందించామని మంత్రి పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులతో పాటు అవకాశం ఉన్నవారందరూ పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. సైకిళ్ల పంపిణీ అనంతరం పాఠశాల విద్యార్థులతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. పాఠశాలలో సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని 6 నుంచి 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులందరికీ వచ్చే సంక్రాంతి నాటికి ఉచితంగా సైకిళ్లను అందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే కొన్ని మండలాల్లోని పాఠశాలల్లో సైకిళ్ల పంపిణీని పూర్తి చేశామని, మిగిలిన వారికి కూడా రాబోయే నాలుగు నెలల్లో ఉచితంగా సైకిళ్లను అందిస్తామని తెలిపారు. మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాణ్యమైన యూనిఫార్‌లు, పుస్తకాలు అందించామన్నారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకునే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. విద్యార్థులు ఎవరూ సరైన రవాణా సౌకర్యాలు లేక చదువుకు దూరం కాకూడదనే అందరికీ సైకిళ్లను ఉచితంగా అందిస్తున్నామని వెల్లడించారు. సైకిళ్లపై పాఠశాలలకు వచ్చేప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలకు ప్రయాణ జాగ్రత్తలు చెప్పాలని సూచించారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

అనంతరం అద్దంకి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. 218 మంది లబ్ధిదారులకు రూ. 1,18,43,916 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. వీటితో పాటు తొమ్మిది లక్షల రూపాయిల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ల (ఎల్ఓసీ)ను ఐదుగురు లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రవేశపెడుతున్న కొత్త హెల్త్ ఇన్సూరెన్స్ విధానం రాష్ట్ర చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఎక్కువ మంది పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యతోనే కొత్త హెల్త్ పాలసీని ప్రభుత్వం తీసుకొస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ అరాచకాలతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థమయినా., ప్రజా సంక్షేమం కోసమే సూపర్ 6 పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నామని మంత్రి వివరించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశాలు జారీ చేశారు.

# డయేరియా బాధితులను పరామర్శించిన మంత్రి నారాయణ

- న్యూ రాజరాజేశ్వరి పేటలో ఇంటింటికీ పర్యటన
- నీటి నమూనాలపై పరీక్షలు.. చర్యలకు సిద్ధం
- మెడికల్ క్యాంప్‌లో బాధితులకు భరోసా
- అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం



**విజయవాడ, సెప్టెంబర్ 12(ఎల్లో సింగం):** విజయవాడ నగరంలో డయేరియా ప్రబలిన న్యూ రాజరాజేశ్వరి పేటలో పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు మంత్రి నారాయణ క్షేత్రస్థాయిలో తిరుగుతున్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, ఇతర అధికారులతో కలసి శుక్రవారం మధ్యాహ్నం కార్పోరేషన్ నీటి సరఫరా పైప్ లైన్ లను ఆయన పరిశీలించారు. డయేరియా కేసులు ఎక్కువగా నమోదైన మూడు వీధుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. డయేరియా నుంచి కోలుకుని ఇంటికి చేరుకున్నవారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరాను కార్పొరేషన్ ఇప్పటికే ఆపివేయగా.. సమస్యకు గల అసలు కారణం తెలుసుకోడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు. కార్పొరేషన్ వాటర్, స్థానిక బోర్ వాటర్ శాంపిల్స్ నివేదికలు వచ్చిన తర్వాత దీనిపై మరింత స్పష్టత వస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. నగరంలో కొత్తగా కేసులు నమోదు కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, మంత్రి సత్యకుమార్‌తో కలిసి డయేరియాపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్థానిక మెడికల్ క్యాంప్ లో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులను పరామర్శించారు. మెడికల్ క్యాంప్‌లో వారికి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి ధైర్యం చెప్పారు.

# ధైర్యమే దుర్గకు ఆయుధం.. ప్రశ్నించడమే నేరమా?

- కుంభా లక్ష్మీ దుర్గ ధైర్యం స్ఫూర్తిదాయకం: ఎన్‌టీఎఫ్ నేతలు
- ప్రశ్నిస్తేనే పదవి తొలగింపు బెదిరింపులా?
- చల్లపల్లి తహసిల్దార్ వనజాక్షి వ్యవహారశైలి గర్హనీయం
- ఎమ్మార్వోకు బానిస కాదు, గిరిజన సమాజ గౌరవ ప్రతినిధి
- అధికారాలకు తాళం వేసిన శబ్దమెరిగిన నాయకుల నిర్లక్ష్యం శోచనీయం
- సమస్యను వెలుగులోకి తెచ్చిన దుర్గపై బదులుగా బెదిరింపులు
- ఎస్టీ మహిళను అవమానించిన అధికారి చర్యకు పాత్రుడే
- జాతీయ గిరిజన ఫెడరేషన్ నేతలు లక్ష్మయ్య, వసంత్

**పురిటిగడ్డ, సెప్టెంబర్ 12(ఎల్లో సింగం):** ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద పిల్లలకు తినే బియ్యంలో పురుగులపై స్పందించి ప్రశ్నించిన పురిటిగడ్డ హైస్కూల్ వైస్ చైర్మన్ కుంభా లక్ష్మి దుర్గ ధైర్య సాహసాలు స్ఫూర్తిదాయకమని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్(ఎన్ టిఎఫ్) కృష్ణాజిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కుంభా లక్ష్మయ్య,దేవరకొండ వసంత్ లు పేర్కొన్నారు.శుక్రవారం పురిటిగడ్డలో కుంభా కనకదుర్గ ఇంటికి వెళ్లిన నేతలు ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆమెను సన్మానించారు.ఈ సందర్భంగా లక్ష్మయ్య,వసంత్ లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద పిల్లలకు అందజేస్తున్న సన్న బియ్యం లో తెల్లపురుగులు,ముక్క పురుగులు ఉన్నాయని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రశ్నిస్తే దుర్గ ను పదవి నుంచి తొలగించాలంటూ అవమానకరంగా మాట్లాడుతూ బెదిరింపులకు గురిచేసిన చల్లపల్లి తహసిల్దార్ వనజాక్షి పై చర్యలు తీసుకోవాలని కోరారు.

దుర్గ పట్ల ఎమ్మార్వో వ్యాఖ్యలు తన అగ్రకుల దురహంకారాన్ని తెలియజేస్తున్నాయని అన్నారు.విచారణకు వచ్చిన అధికారులు సమస్యను పరిష్కరించడానికి చూడాలి తప్ప సమస్యను వెలుగులోకి తెచ్చిన వారిని బెదిరిస్తారా అని ప్రశ్నించారు.వైస్ చైర్మన్ పదవి నుండి తొలగించటానికి కనకదుర్గ ఎమ్మార్వో దగ్గర బానిస కాదన్న విషయం గుర్తుంచుకోవాలని హితవు పలికారు.

పేదల పక్షాన పోరాడతామంటూ చెప్పుకునే సిపిఎం నాయకులు సైతం పురుగుల బియ్యం పై ప్రశ్నిస్తున్న కనకదుర్గను వారిస్తూ అధికారులకు తాళం వేయడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు.లక్ష్మీదుర్గ పురుగులు బియ్యం గురించి ప్రశ్నించడం వల్లే అధికారులు అప్రమత్తమై రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బియ్యం అందేలా సమస్య పరిష్కారం కాబోతుందని స్పష్టం చేశారు.

ఎస్టీ కులానికి చెందిన వైస్ చైర్మన్ దుర్గ ను అవమానం,బెదిరింపులకు గురిచేసిన చల్లపల్లి తహసిల్దార్ వనజాక్షిపై చర్యలు తీసుకోవాలని,దుర్గకి ఎమ్మార్వో క్షమాపణలు చెప్పాలని నేతలు.డిమాండ్ చేశారు.

పురిటిగడ్డ స్కూల్ అంశాన్ని మంత్రి నారా లోకేష్ తో పాటు రాష్ట్ర ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకువెళ్లనట్లు లక్ష్మయ్య,వసంతలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నేతలు దేవరకొండ నాగ లక్ష్మయ్య,కట్టా ప్రసాద్,రమాదేవి,దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలు గుర్తించి పరిపాలన చేసే

## మానవతావాది చంద్రబాబునాయుడు

- జగదేవి పేటలో 50 లక్షలతో సిసి రోడ్ల ప్రారంభోత్సవం.
- మరో 50 లక్షల నుడా నిధులతో డ్రైన్ల నిర్మాణానికి శ్రీకారం.
- నేపాల్ అల్లర్ల నేపథ్యంలో తెలుగు వారిని స్వదేశానికి రప్పించడంలో మంత్రి లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు.
- విజయదశమి కానుకగా ఆటో సోదరుల ఖాతాలలో 15 వేల రూపాయలు.
-యూనివర్సల్ హెల్త్ స్కీంద్వారా ప్రతి ఒక్కరికి 25 లక్షల ఆరోగ్య భీమా కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే..
- చంద్రబాబునాయుడునాయకత్వం లో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నాను.
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



అభివృద్ధి, సంక్షేమం ఏకకాలంలో అమలు చేసే పాలనా దక్షత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికే సాధ్యమన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. ఇందుకూరు పేట మండలం జగదేవి పేట గ్రామంలో 50 లక్షలతో నిర్మించిన సిసి రోడ్ల ప్రారంభోత్సవం మరియు మరో యాభై లక్షల నుడా నిధులతో నిర్మించనున్న డ్రైన్ల నిర్మాణాలకు శంఖుస్థాపన కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారికి జగదేవి పేట కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. 50 లక్షల 15 ఆర్థిక సంఘ నిధులు మరియు %చీ=జు+టా% ఫండ్స్ తో నిర్మించిన సిసి రోడ్ల ప్రారంభోత్సవ అనంతరం నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారితో కలిసి జగదేవిపేట గ్రామ పరిధిలో ఆమె 50 లక్షల నుడా నిధులతో డ్రైన్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులను అధిగమించి తల్లికి వందనం, మత్స్యకారసేవలో, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేశారంటూ సిఎం చంద్రబాబు నాయుడు గారి కార్య దక్షతను కొనియాడారు. నేపాల్ అల్లర్లలో చిక్కుకున్న తెలుగు వారిని సురక్షితంగా స్వదేశానికి రప్పించి మంత్రి లోకేష్ గారు తన సమర్ధతను నిరూపించుకున్నారన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ గార్ల నాయకత్వంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పల్లె పండుగ పేరుతోఆంధ్రప్రదేశ్ రాష్టాన్ని గుంతల రహిత రాష్టంగా మార్చిన ఘనత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారిదేనన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళల ఆదరాభిమానాలు చూరగొంటున్న స్త్రీశక్తి మహోన్నత సంక్షేమ పథకంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు అభివర్ణించారు. విజయదశమి కానుకగా ప్రభుత్వం ఆటో సోదరులకు 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించబోతున్నట్టు ఆమె తెలిపారు. ధనిక, పేద వ్యత్యాసం లేకుండా యూనివర్సిల్ హెల్త్ ధనిక, పేద వ్యత్యాసం లేకుండా యూనివర్సిల్ హెల్త్ స్కీం ద్వారా రాష్టంలో ప్రతి ఒక్కరికి 25 లక్షల ఆరోగ్య భీమా కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 14 నెలలో 14 సార్లు అనారోగ్య పీడితులకు CMRF ద్వారా ఆర్థిక చేయూత నిచ్చిన మహోన్నత మానవతావాదిగా ఆమె సిఎం చంద్రబాబు నాయుడు గారిని ప్రశంసించారు. జగదేవి పేట గ్రామానికి కావాల్సిన రోడ్లు, డ్రైన్లు లాంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తానని ఎన్నికల సందర్భంగా యిచ్చిన హామీని దశల వారీగా అమలు చేస్తానన్నారు. %-%గత ప్రభుత్వ హయాంలో పేదల ఇళ్ళు, ఇళ్ల స్థలాల కేటాయింపులలో జరిగిన అవకతవకలను సరిదిద్ది త్వరలోనే అర్హులైన పేదల సొంతింటి కల సాకారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇందుకూరుపేట మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు కూకటి వెంకటేశ్వర్లు రెడ్డి, కుదురు రాధాకృష్ణారెడ్డి, కుదురు చంద్రారెడ్డి, బొల్లినేని రవి నాయుడు, హరినాయుడు, మల్లికార్జున నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ బాబు బాధ్యతగా వ్యవహరించారు

- నేపాల్ నుంచి తెలుగువారిని సురక్షితంగా ఏపీకి రప్పించారు
- తండ్రికి తగ్గ తనయుడని పించుకున్నారు
- లోకేష్ బాబు చిత్తశుద్ధిని కొనియాడిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



చిత్తూరు సెప్టెంబర్ 12(ఎల్లో సింగం)

ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తాన్ని అందించడంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు సాటెవ్వరూ లేరని కొనియాడారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. నేపాల్లో నెలకొన్న విధ్వంసకాండ, అల్లర్ల నేపథ్యంలో.అక్కడ చిక్కుకున్న తెలుగువారిని ఆంధ్రప్రదేశ్ కు సురక్షితంగా రప్పించడం కోసం లోకేష్ బాబు తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు తండ్రికి తగ్గ తనయుడిగా ఆయన బాధ్యతతో వ్యవహరించడం వల్లే ప్రవాసాంధ్రులు క్షేమంగా భారతావనికి చేరుకోగలిగారని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ తెలిపారు. నేపాల్లో నెలకొన్న ఉద్రిక్తతలు అలజడుల నేపథ్యంలో అక్కడున్న తెలుగువారిని ఏపీకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చేపట్టిన ఆపరేషన్ సక్సెస్ అవడం పై చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు గురువారం హర్షం వ్యక్తం చేశారు తెలుగు వారి పట్ల లోకేష్ బాబుకు ఉన్న చిత్తశుద్ధికి ఇదో నిదర్శనం అన్నారు. జవాబుదారీగా ఎలా ఉండాలో ఆయన నిరూపించారని తెలిపారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా ఎలా నిలబడాలో చేతల్లో చేసి చూపారని మంత్రి నారా లోకేష్ బాబు చిత్తశుద్ధిని ప్రశంసించారు. తెలుగు ప్రజల సంరక్షణ కోసం కూటమి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ఎప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని చిత్తూరు ఎంపీ తెలియజేశారు.

## దేవినవరాత్రికి ముహూర్తపు రాట...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

మండలంలోని జగన్నాధపురం గ్రామం లో అక్టోబర్ 22 నుంచి జరిగే నవరాత్రి ఉత్సవాలకు గ్రామంలోని యువత శుక్ర వారం ఉదయం ముహూర్తం నిర్ణయిస్తూ గ్రామ సర్పంచ్ బొద్దల పద్మ ప్రతినిధి మాజీ సర్పంచ్ బొద్దల సత్యనారాయణ ముహూర్తపు రాట వేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఈ ఏడాది నవరాత్రి దసరా వేడుకలను ఘనంగా నిర్వహిం చాలని అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని గ్రామ యువతను కోరారు. నవరాత్రుల ప్రా రంభం నుండి ముగింపు వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుం డా తగిన చర్యలు తీసుకోవాలని అన్నా రు. వివాదాలకు దూరంగా ఉండాలని కోరారు.అనంతరం గ్రామ పురోహితులు వేమకోటి ప్రసాద్ శర్మ మాట్లాడుతూ జగన్నాధపురం గ్రామ ప్రజలు ఈ నెల 22 వ తేదీ నుండి అక్టోబర్ 4 వ తేదీ వరకు అమ్మవారి నవరాత్రులు ప్రారం భమవుతాయి. కాబట్టి గ్రామ ప్రజలం దరూ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహి స్తున్నట్లు గ్రామ పురోహితులు వేమకోటి ప్రసాద్ శర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు..

## రంపచోడవరం నూతన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు స్వీకరించిన స్మరణ్ రాజ్





రంపచోడవరం సెప్టెంబర్ 12 (ఎల్లో సింగం ప్రతినిది):

శుక్రవారం నూతన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వారికి ఏపీవో జనరల్ డిఎన్వి రమణ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది పురోహితులు అద్దంకి వెంకటేశ్వరరావు, శశాంక్ శర్మ వేదమంత్రాలతో ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ నూతన ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని ఏడు మండలాల్లో గిరిజన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ రకాలైన సామాజిక పింఛన్లు ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు అందే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతినెల నిత్యవసర సరుకులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరఫరా చేసే విధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతినెల నిత్యవసర సరుకులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరఫరా చేసే విధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, పీహెచ్ఓ దేవదానం, జిసిసి డివిజనల్ మేనేజర్ జయశ్రీ, ఏ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ దేవిడ్,డిడి కార్యాలయ సూపర్డెంట్ బి.కిషోర్, ఈ ఈ ఐ.శ్రీనివాసరావు. డి ఎల్ డి వో కే. కోటేశ్వరరావు, స్థానిక నాయకులు ఎంపిపీ శ్రీమతి బంధం శ్రీదేవి, జడ్పిటిసి పండా వెంకటలక్ష్మి, మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ కె . బాలకృష్ణ,ఎంపీటీసీలు తుర్రం వెంకటేశ్వరరావు, కుంజం వంశీ, ఉలవల లక్ష్మి, తహసిల్దార్లు కే సత్యనారాయణ, సిహెచ్ శ్రీనివాసరావు, బాలాజీ, దొరడియా డి ఈ లు చైతన్య, నాగరాజు, గౌతమి, నూతన ప్రాజెక్ట్ అధికారి వారిని మరియాదకపూర్వకంగా తదితరులు కలవడం జరిగింది.

# సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సక్సెస్ పై ఎమ్మెల్యే దగ్గుపాటి

**- ఈ సూపర్ సక్సెస్ వెనుక.. మీరు పడ్డ 10రోజుల కష్టం ఉంది**

**-ప్రతి కార్యకర్త, నాయకుడుని ఎప్పటికీ మర్చిపోను**

**-సభ విజయవంతంపై పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు**

**-మీరు లేకుంటే నేను లేను.. మీ వెంటే నా పయణం.. ఎమ్మెల్యే దగ్గుపాటి**

సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సూపర్ సక్సెస్ వెనుక అర్బన్ నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త, నాయకుడు 10రోజుల కష్టం ఉందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సభ విజయవంతమైన నేపథ్యంలో అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మహిళా నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం రాష్ట్ర జిల్లా నగర కమిటీ నాయకులు, క్లస్టర్, కోక్లస్టర్ యూనిట్ ఇన్ ఛార్జిలతో కలిసి సమావేశం నిర్వహించారు. అనంతపురంలో సభ నిర్వహించాలని నిర్ణయించిన రోజు నుంచి సభ విజయవంతం అయినప్పటి వరకు జరిగిన పరిణామాల గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రస్తావించారు. వాస్తవంగా అనంతపురంలో రాష్ట్ర స్థాయి సభ అందునా మూడు పార్టీలతో కలిసి నిర్వహిస్తున్న తొలి సభ కావడంతో ఎలా జరుగుతుందోనన్న ఆందోళన ఉండేదన్నారు. అన్నికంటే ముఖ్యంగా నా ఆధ్వర్యంలో జరుగుతున్న సభ కావడంతో మరింత బాధ్యత పెంచిందన్నారు. కానీ ప్రతి నాయకుడు, కార్యకర్త దీనిని బాధ్యతగా తీసుకుని రెయింబవళ్లు కష్టపడ్డారన్నారు. పక్క నియోజకవర్గం నుంచి తాను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాలోకేష్ ఆశీస్సులతో ఇక్కడికి వచ్చినప్పుడు కార్యకర్తలు, నాయకులు అక్కున చేర్చుకున్నారన్నారు. మంత్రి నారాలోకేష్ ఆశీస్సులతో ఇక్కడికి వచ్చినప్పుడు కార్యకర్తలు, నాయకులు అక్కున చేర్చుకున్నారన్నారు. అనంత వెంకట్రామిరెడ్డి లాంటి ఒక సీనియర్ నాయకుని మీద పోటికి నిలబడితే.. ఏకంగా 23వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారన్నారు. ఆ తర్వాత తాను అనేక ఆటు పోట్లు ఎదుర్కొన్నానని.. కొందరు నాయకులకు చిన్న చిన్న స్పర్థలు ఉన్నా సభ సమయం వచ్చే సరికి అంతా కలిసి పని చేశారన్నారు. ఈ సభ విజయవంతం చేసి మరోసారి నన్ని గెలిపించారన్నారు. ఈ సభ సక్సెస్ కావడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచే కాకుండా దేశ విదేశాల నుంచి పెద్ద ఎత్తున ఫోన్లు చేసి అభినందిస్తున్నారన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ సభ విజయవంతం చేసిన మిమ్మల్ని ఎప్పటికీ మరువలేనన్నారు. మన దైనందిన కార్యక్రమాల్లో ఎన్నో అనుకుంటుంటాం.. అవన్నీ మనసులో పెట్టుకోకుండా ఎవరైనా సరే మీరు నా ప్రాణంతో సమానమని..




నాతో గొడవ పడి పని చేయించుకునే స్వేచ్ఛ మీకుందన్నారు. నా కష్టసుఖాల్లో అండగా నిలుస్తున్నది మీరు మాత్రమేనన్నారు. మరో 15ఏళ్లు టీడీపీ అధికారంలో ఉంటుందని.. ఎవరూ బాధపడాల్సిన అవసరం లేదన్నారు. అనంతపురం నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. మరోవైపు ఈ సభ విజయవంతం చేయడంలో పోలీస్, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు, పత్రికా ప్రతినిధుల పాత్ర కూడా ఉందని దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ జె ఎల్ మురళీధర్, మాజీ మేయర్ స్వరూప, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, నగర కమిటీ నాయకులు, క్లస్టర్లు, కోక్లస్టర్లు, యూనిట్, కోయూనిట్ ఇంచార్జ్ లు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడ విపత్తులు జరిగినా.. అక్కడ టీడీపీ సాయం

**- ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ నేపాల్ నుంచి తెలుగువారిని తీసుకురావడమే**

**- ఇది మంత్రి నారా లోకేష్ చొరవ వలనే సాధ్యమైంది.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**- నేపాల్ నుంచి అనంతపురం చేరుకున్న వారికి ఎమ్మెల్యే దగ్గుపాటి పరామర్శ**

**- మంత్రి లోకేష్ చిత్రపటాకి పాలాభిషేకం చేసిన దగ్గుపాటి, బాధితులు**

రాష్ట్రంలో ఎక్కడ విపత్తులు వచ్చినా వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుంటారని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నేపాల్ లో చిక్కుకుపోయి.. సురక్షితంగా అనంతపురం చేరుకున్న మల్లికార్జున, శశికళ దంపతులను ఆయన పరామర్శించారు. ఈనెల 4న అనంతపురంకి చెందిన మల్లికార్జున, శశికళ దైవదర్శనం కోసం నేపాల్ వెళ్లారు. అయితే అక్కడ అల్లర్లలో చిక్కుకుపోయి భయంతో బిక్కు బిక్కు మంటున్న వారికి ప్రభుత్వం అండగా నిలిచింది. మంత్రి నారా లోకేష్ చొరవతో ఏపీకి చెందిన అందర్నీ నేపాల్ నుంచి ప్రత్యేక విమానంలో తీసుకొచ్చారు. అనంతరం వారికి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి స్వస్థలాలకు చేర్చారు. శుక్రవారం ఉదయం అనంతపురం చేరుకున్న మల్లికార్జున, శశికళను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ పరామర్శించారు. వారికి మిఠాయిలు తినిపించారు. వారు కూడా సంతోషంగా ఎమ్మెల్యేకి మిఠాయిలు తినిపించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మంత్రి లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అసలు బ్రతుకుతామా లేదా అన్న పరిస్థితి నుంచి మంత్రి నారా లోకేష్ చొరవతో ఇంటికి చేరుకున్నామని బాధితులు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గతంలో కర్నూలులో వరదలు వచ్చినప్పుడు, విజయవాడలో బుడమేరు వంక పొంగి పొర్లినప్పుడు, హుదూద్ తుఫాను వంటి సమయాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు క్షేత్రస్థాయిలో ఉండి యంత్రాంగాన్ని మొత్తం కదిలించి.. బాధితులకు సాయం చేసి.. విపత్తు నుంచి బయటపడేలా వ్యవహరించారన్నారు. గతంలో వరదలు వచ్చినా, విపత్తులు వచ్చినా జగన్మోహన్ రెడ్డి కాలు కూడా బయటపెట్టలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ వయసులో కూడా ప్రజల మధ్యనే ఉంటూ బాధితులకు అండగా నిలిచారని గుర్తు చేశారు.ఇప్పుడు అదే బాటలో మంత్రి నారా లోకేష్ పయనిస్తున్నారన్నారు. అనంతపురంలో ఎన్డీఏ పాలనలో తొలి అతి బహిరంగ పెద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నప్పటికీ నేపాల్ అల్లర్ల నేపథ్యంలో తెలుగువారి కోసం ఆయన ఆ సభకు కూడా హాజరు కాలేదన్నారు. ప్రత్యేకంగా ఆర్టిజిఎస్



సెంటర్ ఏర్పాటు చేసి నలుగురు మంత్రులతో అనునిత్యం నేపాల్ ప్రభుత్వంతో మాట్లాడి ఒక ప్రత్యేక విమానం ద్వారా మొత్తం 225 మందిని స్వస్థలాలకు తీసుకొచ్చారన్నారు. ఇందులో రాయలసీమ వారు 40 మంది ఉండగా.. అనంతపురం జిల్లాకు చెందినవారు 14 మంది ఉన్నారన్నారు. ఇటీవల గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారిని కూడా మంత్రి లోకేష్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని మన దేశానికి తీసుకొస్తున్నారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన ఇద్దర్ని సురక్షితంగా తీసుకొచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, అనంతపురం రూరల్ సర్పంచ్ ఉదయ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, ఎంపీటీసీ ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గండి పోచమ్మ ఆలయ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన మలుగుల శ్రీనివాసరెడ్డి

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్**

**- ఆలయ నిర్మాణం కొరకు అహర్నిశలు కష్టపడతా నని చైర్మన్ శ్రీనివాస రెడ్డి వెల్లడి**

దేవి పట్నం సెప్టెంబర్ 12 ఎల్లో సింగం

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలంలో వేంచేసిన స్వయంభు గండి పోచమ్మ ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే శిరీష దేవి గారు ఉదయం 11 గంటలకు గండి పోచమ్మ తల్లి చైర్మన్ ప్రమాణ స్వీకారానికి హాజరు అయినారు, గండి పోచమ్మ తల్లి గుడి చైర్మన్ గా యం.శ్రీనివాస్ రెడ్డి ప్రనస్వీకారం చేసినారు అలాగే కె .సత్యనారాయణ , పి వెంకన్న , యస్ వెంకటేశ్వరావు ,యం సుబ్రహ్మణ్యం ,కె వెనకట సత్య రామ , యాన్ బేబీ , పి భాగ్య లక్ష్మి , పి పెద్ద సత్యనారాయణ ,కె కల్యాణి , మరియు గుడి ఆసామి యస్ బాబు దొర గారు ట్రస్ట్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసారు .అలాగే జెనరల్ మెంబెర్ ఒకరిని %ఎయిజూ% పార్టీ కి సభ్యులుగా ఇవ్వనున్నాటు తెలియజేసారు . ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ కొల్లిబోయిన శ్రీనివాస్ యాదవ్,యస్.టి కమ్మిసన్ మెంబెర్ గొర్లె సునీత , ర0పచోడవరం మండల అధ్యక్షులు మోహన్, దేవీపట్నం మండలం కన్వీనర్ మారిశెట్ల వెంకటేశ్వరావు, రాష్ట్ర ఎస్సీ నాయుకులు గోళ్ళ చంటిబాబు, దేవీపట్నం ఇందుకూరుపేట సొసైటీ అధ్యక్షులు బాబురావు, కొండారెడ్డి, మాజీ మండలం అధ్యక్షులు మధుసుధనరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లపాటి నాగేశ్వరరావు, పాముగండి సర్పంచ్ శివారెడ్డి, మాజీ సర్పంచ్ అచ్చిబాబు, మాజీ సర్పంచ్ బొజ్జి రెడ్డి, మాజీ సర్పంచ్ పిరుగాని యేసు, పండా బాబీ, చావలం బాపిరాజు ,చక్రవర్తి, అరుణ, సింగరాజు, బాపిరాజు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు,



అభిమానులు, మహిళలు, అధికారులు పాల్గొన్నారు..
మీడియా మిత్రులు, పెద్ద సంఖ్యలో

# గంజాయి నిర్మూలనపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక అమలు

## డీఐజీ గోపీనాథ్ జట్టి ఐపీఎస్

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి , రేంజ్ పరిధిలోని అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లా ఎస్పీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణ, మరియు వివిధ నేరాల నిరోధక చర్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. గంజాయి నిర్మూలనలో కీలక చర్యలలో భాగంగా అక్రమ గంజాయి రవాణా వ్యాపారంలో పాల్గొన్న 14 మంది నేరస్తుల ఆస్తులు రూ. 10,04,89,621/- విలువైనవి స్వాధీనం చేసుకోవడాన్ని డీఐజీ అభినందించారు. ఇప్పటివరకు 1119 మంది గంజాయి నేరస్తుల కదలికలపై షీట్లు తెరవడం, అలాగే 51 మంది నిందితులపై PD చట్టం, 80 మందిపై PIT NDPS చట్టం అమలు చేయడానికి ప్రతిపాదన. తరచూ గంజాయి రవాణా చేసే 368 మంది నేరస్తులు, అలాగే గంజాయి తో పాటు ఇతర నేరాలలో పాల్గొన్న 370 మంది నేరస్తులను గుర్తించడం జరిగింది. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. న్యాయస్థానాలు ఇచ్చిన నాన్ బెయిలబుల్ వారెంట్ల ఆధారంగా 341 మందిని పట్టుకొని కోర్టులో హాజరుపరచడం జరిగింది. 2025 సంవత్సరంలో ఇప్పటివరకు 20 కేసుల్లో 33 మంది నిందితులకు శిక్షలు విధించబడ్డాయి. వీరిలో 24 మందికి 10 నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్షలు ఖరారయ్యాయి. విశాఖపట్నం రేంజ్ పోలీసులు టెక్నాలజీ వినియోగించి: Stay Safe, Nidan, Koz, Nat Grid Apps ద్వారా పరారీలో ఉన్న నిందితులను పట్టుకోవడంలో అధికారులు చూపిన కృషిని డీఐజీ అభినందించారు. భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా గంజాయి రవాణా మార్గాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి రవాణా పూర్తిగా అరికట్టే వ్యూహం రూపొందించాలని సూచించారు.

స్త్రీలు, చిన్నపిల్లలపై లైంగిక నేరాలు, తప్పిపోయిన మహిళలు, బాలికల కేసులు పైన సమీక్ష చేసి వేగవంతమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు.

SC/STs అత్యాచార నిరోధక చట్టం క్రింద నమోదైన కేసులను సమయపూర్వకంగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. రేంజ్ పరిధిలోని శాంతి భద్రతల సమస్యలపై లోతైన చర్చ జరిపి, భవిష్యత్తు కోసం తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఈ సమీక్ష సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్గర్, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి లు పాల్గొన్నారు.



# ఏం.పీ.పీ.రామిశెట్టి అధ్యక్షతన పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్ (పీ.ఏ.ఐ.) శిక్షణ కార్యక్రమం

ముదినేపల్లి ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి

ఈ ఉదయం ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ సమావేశపు మందిరంలో పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్ (పీ.ఏ.ఐ.) శిక్షణ కార్యక్రమం ప్రారంభమైనది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ పాల్గొనిమాట్లాడుతూ..పంచాయతీలు ఆర్థిక అభివృద్ధి వైపు అడుగులు వేయాలని పీ.ఏ.ఐ. శిక్షణా కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధిని పర్యవేక్షించడానికి, మెరుగుపరచడానికి అవసరమైన సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలు గ్రామ పంచాయతీల సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు కార్యదర్శులు, ఇతర మండల సిబ్బందికి శిక్షణ ఇచ్చి, స్థానిక స్థాయిలో అభివృద్ధి ప్రణాళికలను సమర్థవంతంగా రూపొందించడానికి సహాయపడతాయి అని అన్నారు..సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో పంచాయతీల పాత్రను మెరుగుపరచడం ప్రధాన లక్ష్యం అని పంచాయతీల పరిపాలన, వనరుల వినియోగం, సేవల అందజేత, సామాజిక-ఆర్థిక అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలు అంచనా వేయనున్నట్లు తెలిపారు. పంచాయతీల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఏర్పడి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతాయని తెలిపారు. ఈ సూచిక గ్రామీణ భారతదేశ అవసరాలకు అనుగుణంగా ఉంటుంది, వాటిని అట్టడుగు స్థాయిలో సందర్భోచితంగా అర్థవంతంగా చేస్తుందని అంచనా వేయడానికి ఒక సాధనంగా పనిచేస్తుంది మరియు పంచాయతీల మధ్య ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహిస్తుంది . అంతేకాకుండా, పీ.ఏ.ఐ ద్వారా సేకరించిన డేటా ఆధారాల ఆధారిత ప్రణాళికకు పునాదిగా పనిచేస్తుంది , పంచాయతీలు అభివృద్ధి



అంతరాలను గుర్తించడానికి, స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించడానికి మరియు వనరులను మరింత సమర్థవంతంగా కేటాయించడానికి వీలు కల్పిస్తుంది,తద్వారా స్థానిక స్థాయిలో మరింత వ్యూహాత్మక మరియు ప్రభావవంతమైన పాలనను నడిపిస్తుంది. ముఖ్యంగా, ఇది రాష్ట్ర ప్రభుత్వాల నుండి పార్లమెంటు సభ్యుల వరకు అన్ని స్థాయిలలోని విధాన రూపకర్తలు క్షేత్ర స్థాయి పురోగతిని అంచనా వేయడానికి మరియు తదనుగుణంగా వ్యూహాలను మెరుగుపరచడానికి వీలు కల్పిస్తుంది.అన్నారు ఈ కార్యక్రమం లో... ఏం.పీ.డీ.ఓ. వై. రామకృష్ణ, వైస్ ఎంపీపీ రాచురి రాద, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం రామకృష్ణ,డిప్యూటీ ఏం.పి.డీ.ఓ.. అశోక్, ఏ.ఓ.. రమణరావు,మరియు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు

# నేడు జిల్లా కోర్టులో జరిగే జాతీయా లోక్‌అదాలత్ ను విజయవంతం చేయండి.

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో సెప్టెంబర్ 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ కోరారు. ఈ సందర్భంగా జె హెచ్ 9 న్యూస్ ప్రతినిధితో న్యాయమూర్తి రాజేందర్ మాట్లాడుతూ కక్షిదారులు తమ వివాదాలను సామరస్యంగ, త్వరగ పరిష్కరించు కోవడానికి జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాజీకి వచ్చే సివిల్, క్రిమినల్, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చెక్ బౌన్స్ కేసులను పరిష్కరించుకోవచ్చని, సమయము డబ్బు ఆదా ఆవుతుందని తెలిపారు.

# బాలుర ఆనంద నిలయం తనిఖీ చేసిన జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారిణి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

భద్రాచలం పట్టణంలో గల సాంఘిక సంక్షేమ బాలుర ఆనంద నిలయం ని జిల్లా షెడ్యూల్ కులం అభివృద్ధి అధికారిణి శ్రీలత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పిల్లలకు అందుతున్న సౌకర్యాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పిల్లల విశ్రాంత గదులు, స్టోర్ రూము, కిచెన్, డైనింగ్ హాల్ బాత్రూంలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున విద్యార్థులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని వసతి గృహ సంక్షేమ అధికారికి సూచించారు. తనిఖీలో భాగంగా అన్ని రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీ లో సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కొప్పుల హనుమంతరావు, వసతి గృహ సంక్షేమ అధికారి ప్రసాదరావు, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి.

## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం: జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు శిధిలావస్థకు వచ్చిన భవనాలను పరిశీలించి జిల్లా ఉన్నతాధికారులు నూతన భవనాల ఏర్పాటుకు కృషి చేయాలని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్ కోరారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయం సూపర్డెనెంట్ శ్రీధర్ కు సమస్యలుతో కూడిన వినతిపత్రం అందచేశారు. ఈ అజిత్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు అర కోర వసతులతో నడుస్తున్నాయని కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని ప్రభుత్వాలు ప్రగడ్బాలు పలుకుతూనప్పటికీ వానకు వలవల ఎండకు విలవిలాడుతున్న చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. ప్రభుత్వ విద్యారంగనీ, భవనాలను, పాఠశాల వాతావరణాన్ని పట్టించుకోకుండా విద్యకు మెరుగయ్యే ఏ వసతుల్ని అందించే దాంట్లో కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు చొరవ చూపటం లేదని అజిత్ అన్నారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఒక నిర్దిష్టమైన నివేదికను అందించాలని ఎంఈఓలు, డిఈఓ ప్రభుత్వ విద్యారంగాని బలోపితం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్ ఇనపల్లి పవన్ సాయి వినయ్ జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్ నాజిర్ తదితరులు పాల్గొన్నారు.



# మైనరు బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి 3సం.ల కఠిన కారాగార శిక్ష

## - విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్

**విజయనగరం, ఎల్లో సింగం**

7మాసాల వ్యవధిలోనే పోక్సో కేసులో నిందితుడికి శిక్షింపబడే విధంగా చర్యలు చేపట్టామన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ నిందితుడికి రూ.2వేలు జరిమానా, బాధితురాలికి రూ.25,000/-ల పరిహారం మంజూరు చేసారన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ విజయనగరం జిల్లా తెర్లాం పోలీస్ స్టేషనులో 2025 సం. ఫిబ్రవరి మాసంలో నమోదైన పోక్సో కేసులో నిందితుడు తెర్లాం మండలం బిసి కాలనీకి చెందిన కంకణాల కిరణ్ (36సం.లు) అనే వ్యక్తికి విజయనగరం పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి శ్రీమతి కె.నాగమణి గారు 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.2,000/- లు జరిమానా విధిస్తూ సెప్టెంబర్ 12న తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.వివరాల్లోకి వెళ్ళితే.. విజయనగరం జిల్లా తెర్లాం మండలానికి చెందిన ఒక మైనరు బాలిక (12 సం.లు) నడుచుకుంటూ తన ఇంటికి వెళుతుండగా అదే గ్రామానికి చెందిన కంకణాల కిరణ్ (36 సం.లు) వెనుక నుండి వచ్చి బాలికను అడ్డగించి, అసభ్యంగా ప్రవర్తించగా, బాలిక పెద్దగా కేకలు వేయగా, దగ్గరలో వున్న కొంత మంది పెద్ద మనుషులు వచ్చేసరికి నిందితుడు బాలిక పెద్దగా కేకలు వేయగా, దగ్గరలో వున్న కొంత మంది పెద్ద మనుషులు వచ్చేసరికి నిందితుడు అక్కడ నుండి పారిపోయాడన్నారు. సదరు బాలికను తన ఇంటి దగ్గరకు తీసుకొనివెళ్ళి తల్లిదండ్రులకు అప్పగించగా, బాలిక తల్లి తెర్లాం పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేయగా ఎస్ఐ బి.సాగర్ బాబు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.ఈ కేసులో నిందితుడిని అరెస్టు చేసి, రిమాండుకు తరలించి, నిందితుడిపై అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. కేసు నమోదైన 7 నెలల కాలంలోనే ప్రాసిక్యూషను పూర్తయ్యే విధంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో తెర్లాం ఎస్ఐ బి.సాగర్ బాబు చర్యలు చేపట్టారన్నారు. న్యాయస్థానంలో నిందితుడు కంకణాల కిరణ్ (36సం.లు)పై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు శ్రీమతి కె.నాగమణి నిందితుడికి 3 సంవత్సరాలు కఠిన కారాగారం మరియు రూ.2,000/-ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో బాధితురాలికిపరిహారంగా రూ.25,000/-ల మంజూరు చేస్తూ పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి తీర్పును వెల్లడించారన్నారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసులు తరుపున పోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు జి.సత్యం వాదనలు వినిపించగా, తెర్లాం ఎస్ఐ బి.సాగర్ బాబు ఆధ్వర్యంలో తెర్లాం పోలీస్ స్టేషన్ కోర్ట్ హెచ్.సి. జి.జనార్ధన్ రావు, సి.ఎం.ఎస్. హెచ్.సి. సిహెచ్.రామకృష్ణ సాక్షులను బ్రీఫ్ చేసి, సకాలంలో కోర్టులో హాజరు పర్చారన్నారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా చర్యలు చేపట్టిన జుడిషియల్, పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.



# ప్రభుత్వ ఐటిఐ కాలేజ్ స్థలంలో చెట్లు ను తొలగించిన వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి....

## అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ డిమాండ్

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

బొబ్బిలి పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఐటిఐ కాలేజ్ కు సంబంధించిన స్థలం లో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా చెట్లు ను జేసీబీ లతో తొలగిం చిన వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి,ఆ స్థలాన్ని ప్రభుత్వ ఐటిఐ కు అ ప్పగించాలని డిమాండ్ చేస్తూ శుక్రవా రం ఐటిఐ కళాశాల విద్యార్థులతో ర్యా లీ నిర్వహించారు. ఏదైతే ప్రభుత్వ ఐటి ఐ కళాశాల స్థలం అన్యాక్రాంతం అయ్యిందో ఆ స్థలంలో నిరసన కార్యక్ర మం చేపట్టారు.ఈ సందర్భంగా ఏఐ ఎ స్ఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బి. రవికుమార్,ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యద ర్శి వి శ్రావణ్ కుమార్ లు మాట్లాడుతూ ప్రభుత్వ ఐటిఐ స్థలంలో రెస్టారెంట్ లు పెడతామంటే అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ చూస్తూ ఊరుకో బోదని.ఇక నుంచి దశల వారీగా పోరా టాల నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాల స్థలం విష యంలో బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన చొరవ తీసుకొని పేద విద్యార్థులకు న్యా యం చేయాలని కోరారు.గతంలో గెస్ట్ హౌస్ కాలనీ వద్ద ఉన్న ప్రభుత్వ ఐటిఐ స్థలాన్ని కొంతమేరకు వీణలు,చేనేత వస్త్రాలు అమ్ముకోవడానికి ప్రభుత్వ ఐటిఐ కు సంబంధించిన కొంత భూమి ని కేటాయించడం జరిగిందని అన్నారు. కొంతకాలం తర్వాత వీణలు, చేనేత వస్త్రాలు,వడ్రంగి పనిముట్లు ఆ స్థలం లో అమ్మకుండా ఏదో కారణాల వలన నిర్మించిన బిల్డింగులను మూసి వేయ డం జరిగిందని తెలిపారు. అదే స్థలాన్ని బీజేపీ పార్టీకి చెందిన మరిశర్ల రామారా వు నాయుడు ప్రభుత్వం నుండి లీజు పేరుతో 20 సంవత్సరాలు లీజుకు తీసు కున్నానని చెప్పి, దౌర్జనంగా ఆ స్థలంలో ఉన్నటువంటి చెట్లను తొలగించడం జరిగిందని చెప్పారు. మొదటినుంచి ప్రభుత్వ ఐటిఐ కు సంబంధించిన స్థలం అని తెలిపారు. ఆ స్థలం విద్యార్థులకు ఉపయోగించాలే తప్ప, రెస్టారెంట్లకు హొటళ్లకు కాదు అని వారు డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని అధికారులు తక్షణమే సమగ్ర






దర్యాప్తు జరిపి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా చెట్లను నరికిన వ్యక్తిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ స్థలం అన్యాక్రాంతంగా పోతే ఏఐఎస్ఎఫ్ ఆ ధ్వర్యంలో హైకోర్టులో కేసు వేసి న్యాయపోరాటం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు చరణ్, నాగరాజు,సురేష్,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి 69 వ స్కూల్ గేమ్స్ బాలురు క్రీడా పోటీలు

**తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం**

శుక్రవారం కోటపోలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యక్రమం లో భాగంగా 69 వ స్కూల్ గేమ్స్ బాలురు క్రీడా పోటీలునిర్వహించడం జరిగింది ఈ క్రీడా పోటీలను పద్నాలుగు సంవత్సరాల లోపు పిల్లలకు ఒక విభాగంగా మరియు పదిహేడు సంవత్సరాల వయస్సు లోపు వారికి ఒక విభాగంగా నిర్వహించారు.సూళ్లూరుపేట మండల విద్యాశాఖ అధికారి కే ఏం ఎస్ సునీల మరియు కోటపోలూరు ప్రధానోపాధ్యాయులు ఎం చంద్రమౌళి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దాదాపు ఈ క్రీడల్లో మండలం లోని పదకొండు స్కూల్ నుండి 250 మంది విద్యార్థులు పాల్గొనగా 135 మంది విద్యార్థులు డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ క్రింది క్రీడలు మండల స్థాయిలో టోర్నమెంట్ మరియు సెలక్షన్స్ జరిగినాయి. సెలెక్ట్ అయిన విద్యార్థులు డివిజన స్థాయిలో సూళ్లూరుపేట లోఆడుతారు.

1.ఖో ఖో 2. కబడ్డీ 3. వాలీబాల్ 4. అథ్లెటిక్స్ 5. చెస్ 6. యోగ 7. బ్యాట్మెంటన్

ఈ పోటీలలో మండల కోఆర్డినేటర్ సన్నాయి భాస్కర్ మరియు




వ్యాయామ ఉపాధ్యాయులు మంజుల, ప్రశాంతి, మునేశ్వరి, మునిస్వామి ,పవన్, సురేష్, మురళి, గురవయ్య, న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించారు.

# కున్సోత్ బాలుకు నివాళులర్పించిన రేషన్ డీలర్ల సంఘం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం( సెప్టెంబర్ 12 )**



చుంచుపల్లి. మండలం. రుద్రంపూర్ గ్రామపంచాయతీ డీలర్ చందులాల్ నాన్న కున్సోత్ బాలు చనిపోయారని తెలియజేయుటకు చింతిస్తు నివాళులర్పించిన రేషన్ డీలర్ల సంఘం.అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని వారు అన్నారు ఈ మధ్యనే వారి తల్లి కూడా చనిపోవడం బాధాకరమని ఒకే సంవత్సరంలో తల్లిదండ్రులను కోల్పోవడం చాలా బాధాకరమని వారు అన్నారు. మీ కుటుంబానికి అండగా మేము ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి భానోత్ బాలు, భూక్య ఫుల్ సింగ్, మాణిక్యాల రమేష్, తదితర డీలర్లు పాల్గొన్నారు

# పెనుబల్లి గ్రామము నందు సింగరేణి ఉచిత మెడికల్ క్యాంప్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం (సెప్టెంబర్ 12 )**



సింగరేణి మెడికల్ & హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం షాలెం రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ పర్యావరణ అనుమతులలో బాగంగా పెనుబల్లి గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు తేదీ.12.09.2025 న ఉదయం 9.00 గంటలకు నుండి సాయంత్రం 05.00 గంటల వరకు చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి మరియు ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన అవగాహన సదస్సు ను కల్పించి మరియు వివిద ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ యొక్క ఉచిత మెడికల్ క్యాంప్ లో సింగరేణి మెయిన్ హాస్పిటల్ హెల్త్ డాక్టర్ డి. లలిత, స్టాఫ్ నర్స్ రెహనా మరియు వారి బృందం వారిచే మెడికల్ కాంప్ కు హాజరుయిన 130 మందికి చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి మరియు ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధులనుండి ఎలా కాపాడుకోవాలో మరియు పాటించవలసిన పద్దతులు, సూచనలు, సలహాలు తెలియజేసి వారికి మందులను అందిచారు. ఈ కార్యక్రమానికి వెంకటేష్ ఖని కోల్ మైన్ సంక్షేమ అధికారి ఎండి.ఖలీల్ అహ్మద్, ఫిట్ సెక్రటరీ ఏఐటియూసి యూనియన్ ఎం.ఆర్.కే.ప్రసాద్, ఫిట్ సెక్రటరీ ఐఎన్టియూసి యూనియన్ గోపు కుమార్, పెనుబల్లి గ్రామ సెక్రెటరీ కే. కార్తీక్ మరియు గ్రామస్తులు, మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఉన్న ఆంధ్రా భవనంలో జిందాల్ నిర్వాసితులు ఆందోళన






జిందాల్ నిర్వాసితులు ఢిల్లీలో ఉన్న ఆంధ్రా భవనం వద్ద అంబేద్కర్ విగ్రహం కూడలిలో ఆందోళన నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు గానీ ప్రజా ప్రతినిధులు గాని, అధికారులు కానీ పట్టించుకోకపోవడంతో ఎమ్మెల్సీ రఘురాజు ఆధ్వర్యంలో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ , మరియు విజయనగరం జిల్లా నుంచి వెళ్లిన సుమారు 100 మంది నిర్వాసితులు ఢిల్లీలో మూడో రోజు అయిన శుక్రవారం కూడా నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ గత 84రోజులుగా సర్వం కోల్పోయిన జిందాల్ బాదితులు "మా భూమి వెనకకు ఇచ్చి" ఆదుకోవాలని పెద్ద ఎత్తున ఆందోళన నినదించారు ఇప్పటికే జంతర్ తర్వాత ధర్నా నిర్వహించామని, నేషనల్ హ్యూమం రైట్స్ చైర్మన్ వంటి వారికి మా సమస్యలు తెలియజేశామని చెప్పారు రాష్ట్ర ప్రభుత్వ పెద్దల గాని జిల్లా నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు గాని దళిత గిరిజన నిర్వాసితులను కన్నెత్తి కూడా చూడడం లేదన్నారు జిందాల్ యాజమాన్యానికి అందరూ అనుకూలంగా మారడంతో తమ గోడు వినిపించేందుకు దేశ రాజధాని ఢిల్లీకి రావలసి వచ్చింది అన్నారు , జిల్లాలో ఉన్న అధికారులు పోలీసులు నిర్వాసితుల నిర్బంధించి కనీసం నిరసన చేయడానికి కూడా అనుమతించకపోవడం అన్యాయం అన్నారు కంపెనీ కట్టి ఉద్యోగాలు వస్తే ఈ ప్రాంతం బాగుంటుందని ఆలోచించి అయస్టంగానే భూములు ఇచ్చారని 18 ఏళ్లయిన కంపెనీ కట్టకపోవడంతో వెంటనే పేదల భూములు పేదలకు ఇవ్వాలని రఘురాజు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ మాట్లాడుతూ కంపెనీ పేరుతో పేదల వద్ద ఉన్న డీ పట్టా ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ మాట్లాడుతూ కంపెనీ పేరుతో పేదల వద్ద ఉన్న డీ పట్టా భూములు మొత్తం దోచుకొని నిర్వాసితులకు అన్యాయం చేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం ధారుణం అన్నారు భూములు తీసుకున్నప్పుడు ఆ భూముల్లో కంపెనీ కట్టి మీకు ఉపాధి కల్పిస్తాం, అందరికీ ఉద్యోగాలు ఇస్తాం, భూమి విలువకు సరిసమానమైన షేర్లు రూపంలో వాటా ఇస్తాం అని చెప్తేనే పేదలందరూ భూములు ఇచ్చేందుకు సిద్ధపడ్డారని కానీ నేడు నిర్వాసితులను పక్కనపెట్టి ప్రభుత్వ పెద్దలతో జిందాల్ యాజమాన్యం అవగాహన కల్పించుకొని పారిశ్రామిక రియల్ ఎస్టేట్ కు తెగబడతుంది అన్నారు తోచని స్థితిలో మూడు నెలలుగా ఆందోళన నిర్వహిస్తున్న అందరూ ఒక్కటై దళిత దళిత గిరిజనులకు మోసం చేయడం సరికాదు అన్నారు నిర్వాసితుల భూమి నిర్వాసితులకు ఇచ్చేవరకు ఆందోళన తీవ్రతను చేస్తామన్నారు

# మీకై..మేము సంస్థ బృందానికి అవార్డుల వర్షం




పార్వతీపురం, ఎల్లో సింగం ప్రతినిధి :

సాలూరు మండలం లో ఇతరుల కోసం సేవ చేస్తూ ఒక దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్న వారు సేవకులు.సేవ చేయడం ఒక యుద్ధం అని మీకై..మేము వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దిలీప్ కుమార్ కొనియాఆడారు.దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ వారి 37వ వార్షికోత్సవ సందర్భంగా పలు రంగాల్లో సేవలు అందించిన వారికి అవార్డులు ప్రధానోత్సవం చేస్తున్నారు.ఇందులో మీకై.. మేము వెల్ఫేర్ అసోసియేషన్%ఉ% శ్రీ గౌరమ్మ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ ఎనిమిది సంవత్సరాలుగా అన్నదానం,వస్త్ర దానం, రక్తదానం,ఆర్థికంగా భరోసా, పురుపాకులపై తారబల్ల పంపిణీ చేయడం,ఉచిత మందులు పంపిణీ,వేసవిలో మజ్జిగ మరియు చలివేంద్రం మూడు నెలల పాటు పంపిణీ,ఈలా ఎన్నో సేవలు అందించిన సభ్యులు 10 మందికి ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డు,మదర్ తెరిసా ఎక్సెన్స్ అవార్డు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు, నందమూరి తారక రామారావు జాతీయ రత్న అవార్డు,సర్వేపల్లి రాధాకృష్ణ ఎక్సెంట్ అవార్డు,ఇటువంటి గొప్ప మహనీయుల అవార్డులకు నాతోటి సేవకులకు అరుదైన గౌరవం లభించడం ఎంతో ఆనందాయకంగా ఉంది అన్నారు.అలాగే ఈ అవార్డులు ప్రధానోత్సవం ఆదివారం నాడు విశాఖపట్నం లో జరుగుతుందని అ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఇప్పిలి దిలీప్ కుమార్ తెలిపారు.

మీకై..మేము వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అవార్డులకు ఎంపిక అయిన వారు..

1.పేరు:ఎడ్ల మహేష్
అవార్డు:ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సెన్స్ అవార్డు.
2.పేరు:-పసుమర్తి నరేష్
అవార్డు:ఏపీజేఅబ్దుల్ కలాం ఎక్సెన్స్.
3.పేరు:పంచాదిశ్రీనివాసరావు
అవార్డు ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సెన్స్.
4.పేరు:గౌడు ఈశ్వరరావు
అవార్డు:ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్స్.
5.పేరు:మద్దుల భార్గవ్
అవార్డు: నందమూరి తారకరామారావు జాతీయ రత్న.
6.పేరు:కుందుల వసంత కుమార్
అవార్డు:ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సెన్స.
7.పేరు:వంక మనోజ్ కుమార్
అవార్డు:ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సెన్స
8.బోర్ర కృష్ణవేణి
అవార్డ్:మదర్ తెరిసా ఎక్సెన్స్.
9.పేరు:పి బి ఎస్ చంద్రశేఖర్ రాజు
అవార్డు: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్.
10.పేరు:తెలగంశెట్టి అనిల్ కుమార్
అవార్డు:మదర్ తెరిసా ఎక్సెన్స్.

## తెలుగు ప్రజల పట్ల ,ప్రభుత్వానికున్న బాధ్యతను చాటిన యువనేత నారా లోకేష్ షేక్.అబ్దుల్ అజీమ్..



నేపాల్ మారణోమంలో తెలుగు వారున్నారనే ఒక్క సంచారంతో క్షణంలో స్పందించి అనుక్షణం వారిని కాపాడుకునేలా చర్యలు చేపట్టిన యువనేతకు దేశ వ్యాప్తంగా అభినందనల వెల్లువతెలుగు వారికి విపత్తులు, అపదనే పదం వినబడితే మొదట స్పందించేది చలించేది టీడీపీ, ఎన్టీఆర్,చంద్రబాబు నాయుడుతాత,తండ్రిలను అనుసరించడమే కాక నారా లోకేష్ నేడు చేసిన కృషి వారిద్దరికీ తగ్గ భవిష్యత్ నాయకుడుగా చాటిందని అజీమ్ అన్నారు.ఢిల్లీలోని ఏపీ భవన్లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం,చిక్కుకుపోయిన ప్రజలకు ఆహారం,నీరు,వసతి సదుపాయాలు కల్పించేలా చర్యలు చేపట్టటం,కేంద్రం సహకారంతో సమన్వంతో ఆపదలో ఉన్న ఒక్కొక్కరినీ సురక్షితంగా రక్షించడానికి లోకేష్ పక్కా వ్యూహంతో ముందుకు వెళ్లారు.నేపాల్లో జరుగుతున్న అల్లర్లలో చిక్కుకున్న సుమారు 215 తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో లోకేష్ పాత్ర కీలకం.ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకుపోయిన తెలుగువారిని తీసుకురావడంలో,గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని స్వదేశానికి తీసుకురావడంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాడు కీలకపాత్ర పోషించారు నేడు లోకేష్ అదే బాధ్యతను స్వీకరించి తండ్రికి తగ్గ తనయుడనిపించారని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్ అన్నారు.

## జిల్లా కలెక్టర్ అంబేద్కర్ కు ఘనంగా వీడ్కోలు







విజయనగరం,ఎల్లో సింగం

జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కుజిల్లాఅధికారులు, ప్రజాప్రతి నిధులు ఘనంగా వీడ్కోలు పలికారు.జిల్లా నుంచిబదిలీ అయిన నేపథ్యంలోశుక్రవా రంకలెక్టర్ అంబే ద్కర్ తమ విధుల నుంచి వైదొలిగారు. పలువురు జిల్లా అధికారులు, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో రెవె న్యూ అసోసియేషన్ నాయకులు, ఉద్యోగులు సిబ్బంది కలెక్టర్ ను ఛాంబర్లో కలిసి పుష్పగుచ్ఛాలు పలువురు జిల్లా అధికారులు, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో రెవె న్యూ అసోసియేషన్ నాయకులు, ఉద్యోగులు సిబ్బంది కలెక్టర్ ను ఛాంబర్లో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. శాలువలతో సత్కరించారు. పలువురు ప్రజా ప్రతినిధులు కూడా కలెక్టర్ ను కలిసి అభినందించారు.

# దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలి

**- ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన వారం**

**- ఏపీటీఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు**




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ఉద్యోగుల, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరి ష్కరించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అకడ మిక్ కన్వీనర్ జె సి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం ఏపీటీఎఫ్ మండలశాఖ అధ్యక్షులు చెల్లూరి ప్రసా ద్, ప్రధాన కార్యదర్శి డి బి భక్త దర్శనం ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ నిరసన వారం ను నిర్వహించారు. దీనిలో భాగంగా బుసాయవలస ఉన్నత పాఠశాలలో మరియు మండల కేంద్రములో మండ ల రెవిన్యూ కార్యాలయం వద్ద మధ్యా హ్నం భోజన సమయంలో నిరసన ప్రద ర్శనలు చేశారు.ఈసందర్భంగా నాయ కులు జె సి రాజు మాట్లాడుతూ పెండిం గ్ లో ఉన్న 4 డీ ఏ లను వెంటనే విడు దల చేయాలని అన్నారు,12 వ పీఆర్సీ కమిషన్ నియమించి ఐ అర్ ను ప్రకటిం చాలని ,సీపీ ఎస్ ను రద్దు చేసి,మెమో నెం 57 ను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొత్స పద్మావతి మాట్లాడు తూ ఈ హెచ్ ఎస్ పరిమితిని 25 లక్ష లకు పెంచాలని అన్నారు. ఉపాధ్యా యులను బోధనకే పరిమితం చేయాల న్నారు.పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ అజు రఫీ జాన్ కు అందజేసి ప్రభుత్వా నికి ప్రతిపాదించవలసినదిగా ఏపీటీఎఫ్ నాయకులు కోరారు....

# ఆకాశమే హద్దుగా విక్కుర్తి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

## అభిమానుల కోలాహలాలతో కిక్కిరిసిన సేవా దాత విక్కుర్తి శ్రీనివాస్ గృహం





అవనిగడ్డ: ఎల్లో సింగం న్యూస్

ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు, విక్కుర్తి వీరరాఘవయ్య ఫౌండేషన్ చైర్మన్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఆకాశమే హద్దుగా పండగ వాతావరణంలో అభిమానుల కేరింతల నడుమ ఘనంగా జరిగాయి. అవనిగడ్డలోని ఒకటవ వార్డులో గల విక్కుర్తి గృహంలో శుక్రవారం అభిమానుల కోలాహలాల నడుమ సందడి వాతావరణంలో విక్కుర్తి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని ఉదయం గ్రామ దేవత శ్రీ లంకమ్మ అమ్మ వారిని విక్కుర్తి శ్రీనివాస్ దర్శించుకున్నారు. అలయ పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి, శేష వస్త్రంతో శ్రీనివాస్ ను సన్మానించారు. అలాగే శ్రీ అభయ ఆంజనేయ స్వామిని శ్రీనివాస్ దర్శించుకొనగా, ఆలయ పూజారి గోపి ఆయనకు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీనివాస్, విక్కుర్తి రాంబాబు లను ఆలయ నిర్వాహకులు పోతరాజు ఘనంగా సన్మానించారు. ఆంజనేయ స్వామి ఆలయం నుంచి కాలినడకన తన గృహానికి చేరుకునే సమయంలో అభిమానులు పెద్ద ఎత్తున శ్రీనన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అభిమానుల కేరింతల నడుమ విక్కుర్తి శ్రీనివాస్ కేకును కట్ చేసి, తనకు శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన వారికి తినిపించారు. అవనిగడ్డ నియోజక వర్గంలోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి, శ్రీనివాస్ కు పూల బొకేలు, దుషాలువాలతో జన్మదిన శుభాకాంక్షలు చెప్పడంతో పాటు భారీ గజమాలలు వేసి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. భారీ టపాసు పేలుళ్ల నడుమ విక్కుర్తి నివాసం కోలాహలంగా మారింది. పలువురు రాజకీయ ప్రముఖులు శ్రీనివాస్ కు భారీ జ్ఞప్తికలతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం విశేషం. ఉదయం నుంచి రాత్రి వరకు తరలివచ్చిన ప్రజలతో, రాజకీయ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో విక్కుర్తి శ్రీనివాస్ కిటకిటలాడింది. ఈ సందర్భంగా పలువురు ప్రజలు తమకు శ్రీనివాస్ చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. శ్రీనివాస్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు గాను నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా అనుబంధ సంస్థ పెన్ జాబ్ నేతలు ప్రత్యేకంగా సన్మానించి, జ్ఞప్తికను అందించారు. అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలోని రోగులకు, సిబ్బందికి విక్కుర్తి శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని పండ్లు, రొట్టెలను విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ లు పంపిణీ చేశారు. తన తండ్రి విక్కుర్తి వీర రాఘవయ్య విగ్రహానికి శ్రీనివాస్ పూలమాలలతో నివాళులు అర్పించారు.

చల్లపల్లిలో విజయవాడ రోడ్డులో గల సీయోను వృధాశ్రమంలోని వృద్ధులకు శ్రీనివాస్ సహకారంతో మధ్యాహ్న భోజనాన్ని సమకూర్చారు. శ్రీనివాస్ స్వయంగా వృద్ధులకు ఎంతో ఆప్యాయంతో, ప్రేమగా భోజనాన్ని వడ్డించారు. అనంతరం ఆశ్రమం నిర్వాహకులు శీలం భాస్కరరావు ఆధ్వర్యంలో శ్రీనివాస్ కేకును కట్ చేసి, అందరికీ తినిపించారు. చల్లపల్లి బస్టాండ్ ఎదుట గల మేకా శ్రీనివాసరావు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేకును శ్రీనివాస్ కట్ చేశారు. ఈ సందర్భంగా మేకా శ్రీనివాసరావు ఫ్రెండ్ సర్కిల్ శ్రీనివాసరావును సత్కరించారు. చల్లపల్లి పడమర వీధిలో గల విజయదుర్గ ఎలక్ట్రికల్ వర్క్స్ షాపు ఎదుట తుమ్మల సాయి రాఘవ ఆధ్వర్యంలో శుక్రవారం విక్కుర్తి శ్రీనివాస్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వికృతి కేకును కట్ చేయగా, నిర్వాహకులు ఆయనను సన్మానించారు.

# లింగ నిర్ధారణను ఆపుదాం ఆడ పిల్లలను కాపాడుదాం

## డిప్యూటీ. హెచ్. ఈ.ఓ. మహమ్మద్ రఫీ

మదనపల్లి ఎల్లో సింగం న్యూస్

లింగ నిర్ధారణ ను ఆపుదాం ఆడ పిల్లలను కాపాడుదాం. అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. మిషన్ శక్తి, భేటీ బచ్చావో భేటీ పడావో,సంకల్ప కార్యక్రమం లో భాగంగా మదనపల్లి అర్బన్ లోని సి. డి. పి. ఓ. కార్యాలయం లో డి. ఎమ్. హెచ్. ఓ ఆదేశాల మేరకు సి. డి. పి. ఓ. నాగవేణి అధ్యక్షతన నాలుగు ఐ. సి. డి. ఎస్. ప్రాజెక్టుల (మదనపల్లి, వాయల్పాడు, బి. కొత్తకోట, తంబళ్లపల్లి )పరిధిలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాకార్యాకర్తలు, ఏ. ఎన్ ఎమ్ లకు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం, ఎమ్. టి. పి. చట్టం, ఏ. ఆర్. టి. చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మాట్లాడుచు ప్రస్తుతం పిల్లల (0-6) లింగ నిష్పత్తి మన జిల్లా లో 916 ఉందని అనగా 1000మంది బాలురకు 916 మంది బాలికలు ఉన్నారని అన్నారు. లింగ వివక్షత వల్లనే ఇలా జరుగుతుంది అన్నారు. ఇందుకే గర్భస్త పిండ లింగ నిర్ధారణ చట్టం 1994(పి. సి. పి. ఎన్. డి టి )అమలులోకి వచ్చిందన్నారు. దీని ప్రకారం పుట్టబోయే బిడ్డ ఆడ లేక మగ అని తెలుసు కూవడం చట్ట రీత్య నేరం అని ఈ చట్టాన్ని ఉల్లంగించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. స్కానింగ్ అనే ప్రక్రియ గర్భం లో ఉన్న శిసువు యొక్క ఆరోగ్య పరిస్థితి తెలుసు కూవడానికే తప్ప లింగం తెలుసుకోవడానికి కాదన్నారు. ఈ చట్టం దూర్వినియోగం కాకుండా ఉండేందుకే నిఘా ఉంచి డెకొయ్ ఆపరేషన్ నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. లింగ వివక్షత ను అంతం చేయడమే కాకుండా బాల, బాలికల లింగ నిష్పత్తి ని సమానం చేయడమే ఈ చట్టం ముఖ్య లక్ష్యం.ఎమ్. టి. పి. చట్టం 1971సంవత్సరము లో అమలులో కి వచ్చింది. అవాంచిత గర్భమును చట్టం నిరద్దేశించిన షరతులకు లోబడి శాస్త్రీయంగా గర్భశ్రావం చేయడం. 12వారాల లోపు గర్భమును ఒక వైద్యుని అనుమతి తో తొలగించడం జరుగుతుంది. 20వారాల లోపు గర్భమును ఇద్దరు వైద్యుల అనుమతి తో తొలగించడం జరుగుతుంది. తాజాగా ఎమ్. టి. పి. చట్టానికి సవరణ 2021 లో చేసి గర్భదారణ కాలాన్ని కొన్ని ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే 24 వారాల వరకు అనుమతించడం జరిగింది. ఇందులో మెడికల్ బోర్డు అనుమతి తప్పనిసరిగా అవసరం. ఏ. ఆర్. టి. చట్టం 2021సంవత్సరము డిసెంబర్ లో పార్లమెంట్ లో ఆమోదం పొంది అమలులోకి వచ్చింది. దీనినే సరోగసీ చట్టం అంటారు. సరోగసి అనగా అద్దె గర్భం. ఒక మాహిళ వేరొక దంపతుల తరపున గర్భం దాల్చి బిడ్డకు జన్మ ను ఇవ్వడం. ఇందుకొరకు సంతాన సాపల్య కేంద్రాలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. అనంతరం కర పత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి డి. పి ఓ లు సుజాత, నాగవేణి, భారతి, భాగ్యమ్మ, ఏ. సి. డి. పి. ఓ సునీత, వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేషన్ ప్రభావతి, మాదవి, ఐ. సి డి. ఎస్ పర్యవేక్షకులు,ఏ. ఎన్. ఎమ్ లు, మహిళా పోలీస్ లు,అంగన్వాడీ టీచర్స్, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు వారికి ఆపద వస్తే ఆపదకే అడ్డుగా నిలిచారు నారా లోకేష్ షేక్. జానీ బేగం..



నేపాల్ లో జరుగుతున్న మారణోమంలో తెలుగు వారు ఉన్నారని తెలియగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా స్పందించారు లోకేష్ అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని,ఉదయాన్నే హుటాహుటిన సచివాలయానికి చేరుకున్నారు.రియల్టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్ను కమాండ్ కంట్రోల్ రూమ్ గా మార్చి సహాయక చర్యలను వేగవంతం చేశారు. బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఎక్కడెక్కడ ఉన్నారో లొకేషన్ కోఆర్డినేట్లతో సహా మ్యాప్ సిద్ధం చేయించారు.ఢిల్లీలోని ఏపీ భవన్లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం, చిక్కుకుపోయిన ప్రజలకు ఆహారం,నీరు,వసతి సదుపాయాలు కల్పించేలా చూశారు.మానవీయ స్పందన, తమ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను లోకేష్ గారు చాటి చెప్పారు.కేంద్రం అండతో.. సమన్వంతో ఈ ఆపదలో ఉన్న ఒక్కొక్కరినీ సురక్షితంగా రక్షించడానికి లోకేష్ గారు పక్కా వ్యూహంతో ముందుకు కదిలారు. నేపాల్లో జరుగుతున్న అల్లర్లలో చిక్కుకున్న సుమారు 215 తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో లోకేష్ గారు కీలక పాత్ర పోషిస్తున్నారు. నారా లోకేష్ గారి కృషితో నేపాల్ నుంచి స్వస్థలాలకు తెలుగు ప్రజలు రగలిగారని జానీ బేగం అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి ఎప్పుడు ఎక్కడ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ముందుం టుందన్న విషయం నారా లోకేష్ గారి ద్వారా మరోసారి స్పష్టమైంది.నేపాల్లో తెలుగువారు చిక్కుకున్నారని తెలిసిన మరుక్షణమే అనంతపూర్ పర్యటన రద్దు చేసుకుని ఆగమేఘాల మీద అమరావతికి వచ్చి ఆఖరి ప్రయాణికుడి వరకు స్వస్థలాలకు తీసుకువచ్చే బాధ్యతలు తీసుకున్నారు. కంబోడియా సైబర్ స్కామ్(జూన్ 2025) కంబోడియాలో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో చిక్కుకున్న మీసాల ఆది బాబు వంటి తెలుగు యువకులను రక్షించడంలో లోకేష్ గారు కృషి చేశారు.నేపాల్లో తెలుగువారు చిక్కుకుంటే జగన్రెడ్డి నుంచి కనీస స్పందన లేదు. మానవతాదృక్పథంతో కూడా వ్యవహరించలేదు.గతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకుపోయిన తెలుగువారిని తీసుకురావడంలో,గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని స్వదేశానికి తీసుకురావడంలో చంద్రబాబు నాయుడుగారు కీలకపాత్ర పోషించారు.ఇప్పుడు నేపాల్ నుంచి తెలుగువారిని సురక్షితంగా తీసుకురావడం జరిగింది.నారా లోకేష్ గారి కృషితో నేపాల్ నుంచి స్వస్థలాలకు తెలుగు ప్రజలు సురక్షితంగా రావడం జరిగిందని గుంటూరు పార్లమెంట్ అంగన్వాడి మరియు డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్. జానీ బేగం అన్నారు.

# పదోన్నతి ఉత్తర్వులు అందచేసిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్



విజయనగరం, ఎల్లో సింగం న్యూస్

శుక్రవారం చైర్ పర్సన్ వారి ఛాంబర్ లో బొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పారశాల లో రికార్డు అసిస్టెంట్ ఎస్ .షఫీ కు జూనియర్ సహాయకులు గా జిల్లా పరిషత్ ఉన్నత పారశాల బుడతానాపల్లిలో పదోన్నతి ఉత్తర్వులు అందచేసిన గౌరవ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఈవో బి వి సత్యనారాయణ CEO ఆర్ వెంకట్ రామన్,ఏవో రాజేశ్వరి

# తిరుమలలో శ్రీవారి సేవకుల సేవలు అమోఘం

## కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్





తిరుమల ఎల్లో సింగం

తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో భక్తులకు శ్రీవారి సేవకులు అందిస్తున్న సేవలు అమోఘమని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ కొనియాడారు. తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో శుక్రవారం ఆమె అన్న ప్రసాదం స్వీకరించారు.ముందుగా అన్న ప్రసాద కేంద్రం వద్దకు చేరుకున్న ఆమెకు టీటీడీ బోర్డు సభ్యులు శ్రీమతి సుచిత్ర ఎల్లా, శ్రీ భాను ప్రకాష్ రెడ్డి, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు.అనంతరం ఆమె భోజనశాల వద్దకు చేరుకుని శ్రీవారి సేవకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాలను వడ్డించారు. అన్న ప్రసాదం స్వీకరించిన అనంతరం ఆమె టీటీడీ ఫీడ్ బ్యాక్ పుస్తకంలో తన అభిప్రాయాన్ని లిఖితపూర్వకంగా తెలియజేశారు.ఇతర భక్తులతో కలిసి అన్న ప్రసాదం స్వీకరించడం హృదయానికి హత్తుకుందని పేర్కొన్నారు.ఇతర భక్తులతో కలిసి అన్న ప్రసాదం స్వీకరించడం హృదయానికి హత్తుకుందని పేర్కొన్నారుఅనంతరం ఆమె భక్తులతో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు రాజేంద్ర భాస్కర్, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏఎంసీ అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు మరియు సిబ్బందితో శుక్రవారం రాత్రి బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే బేబినాయన సమీక్షా సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. బొబ్బిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో ప్రస్తుతము ఉన్న 5 గోదాములు మరమ్మత్తులు, మార్కెట్ కమిటీ యార్డ్ లో గల కాంపౌండ్ వాల్ ,మార్కెట్ కమిటీకి అదాయ వనరులు వచ్చే విధముగా కాంపౌండ్ వాల్ బయట షాపులు నిర్మాణానికి , డీసీఎంఎస్ కు సంబం ధించిన ఖాళీ స్థలములో రైతుబజారు నిర్మాణము, వ్యవసాయ మార్కెట్ కమిటీ బొబ్బిలి పరిధిలో గల సబ్ మార్కెట్ యార్డ్ తెర్లాం లో గోదాములు వినియోగము మరియు అవసరమైనచో రెండు గోదాములు నిర్మించుటకు, బొబ్బిలి పరిధి లో గల సబ్ మార్కెట్ యార్డ్ రామభద్రపురం స్థలమును తహసీల్దార్ తో సర్వే చేయించడం, బొబ్బిల్ మార్కెట్ యార్డ్ లో గల ప్రస్తుతము ఉన్న ఏడీ అగ్రికల్చరల్ ఆఫీసు భాగోలేనందున కొత్త భవనము నిర్మాణానికి ఎస్టిమేట్స్ లను తయారు



చేయుటకు సిద్ధం చేసుకోవాలని ఎమ్మె ల్యే బేబినాయన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యులతో చర్చించారు.ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ నర్సు పల్లి వెంకటనాయుడు, బొబ్బిలి పుర పాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు, ఏఎంసీ ఏడీ గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు...

# ఘనంగా ప్రముఖ పారిశ్రామికవేత్త

## వికృర్తి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

హైదరాబాద్. S R. నగర్, ఏల్ల సింగం న్యూస్.

(మోతి నగర్) లో బడే విశ్వేశ్వరరావు గారి ఆధ్వర్యంలో ఘనంగా ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ వికృర్తి శ్రీనివాస్ గారి జన్మదిన వేడుకలు.దివిసీమ యువత, శీనన్న అభిమానులు మధ్య కేకును కట్ చేసి అభిమానులు పుట్టినరోజు వేడుకను పండుగలా చేసుకున్నారు

**వికృతి ఫౌండేషన్ ద్వారా సాయం పొందిన యువకులు,**

కుల మతాలు, ప్రాంతాలు అనే తేడా లేకుండా పలు సందర్భాల్లో, వైద్యం, చదువు, ఉపాధి విషయంలో పొందిన సహాయాన్ని ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకున్నారు. శీనన్నకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం కేకును కట్



# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై చట్టపరమైన చర్యలు...

శాంతిపురం సెప్టెంబర్ 12/ (ఏల్లో సింగం)



శాంతిపురం మండల పరిధిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన 16 మందిని రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పట్టుకొని, చట్టపరమైన చర్యల నిమిత్తం అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, కుప్పం ఎదుట హాజరు పరిచారు.విచారణ అనంతరం న్యాయమూర్తి ప్రతి వ్యక్తిపై రూ.1,000/- చొప్పున జరిమానా విధించడం జరిగిందని రాళ్ల బుదుగురు ఎస్సై తెలిపారు

# గ్రామాల్లో మొబైల్ ఆధార్ క్యాంపులు



సీతంపేట సెప్టెంబర్ 12(ఎల్లో సింగం)

స్థానిక ఐటిడిఏ పరిధిలోని అన్ని గిరిజన గ్రామాల్లో మొబైల్ఆధార్ క్యాంపులు నిర్వహించాలని ఐటిడిఏ పిఒ పవర్ స్వప్నిల్ జగన్నాథ్అన్నారు. శుక్రవారం మొబైల్ ఆధార్ క్యాంప్ నిర్వాహకులకు ఇచ్చే శిక్షణాకార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆధార్ కార్డులోసవరణల కోసం గిరిజనులు చాలాఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మొబైల్ ఆధార్ క్యాంప్లను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మొబైల్ ఆధార్ క్యాంపులనుఅంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మొబైల్ ఆధార్ క్యాంపులకు సంబంధించిన కిట్లను పిఒ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలోఐటిడిఏ ఎపిఒ జి. చిన్నబాబు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎఎంఒకు ఉద్యోగోన్నతి



సీతంపేట సెప్టెంబర్ 12(ఎల్లో సింగం)

మండలంలోని మల్లి గిరిజన సంక్షేమబాలురఆశ్రమపాఠశాలలోతెలుగు ఉపాధ్యాయుడిగా ఉంటూ ఐటిడిఏ పిఎంఆర్సి బృందంలో అకడమిక్ మానిటరింగ్ అధికారి (ఎఎంఒ)గా పనిచేస్తున్న కోటి బాబు ప్రధానోపాధ్యాయులుగా ఉద్యోగోన్నతి పొందారు. ఇందుకు సంబంధించినఉత్తర్వులను ఐటిడిఏ పిఒ పవర్ స్వప్నిల్ జగన్నాథ్ శుక్రవారం ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ హెచ్ఎంగా ఉత్తమ పనితీరుకనబరచాలని కోటిబాబుకు సూచించారు. పాలకొండ మండలం బడ్డుమాసింగిగిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల హెచ్ఎంగా నియమించారు.

# ఎస్కెవీటీ కళాశాల అభివృద్ధికి కృషి

**-ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**-రూ. 65 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

రాజమహేంద్రవరం, ఎల్లో సింగం

ప్రసిద్ధ కందుకూరి వీరేశలింగం పంతులు వారి డిగ్రీ కళాశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక ఎస్కెవీటీ డిగ్రీ కళాశాల ఆవరణలోని మేజర్ డ్రైనేజీపై ఐరన్ షట్టర్లు ఏర్పాటు చేసే నిమిత్తం



రూ. 65 లక్షలతో చేపట్టనున్న పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఎస్కెవీటీ కళాశాల ఆవరణలో నగర పాలక సంస్థ గతంలో నిర్మించిన ఈ మేజర్ డ్రైనేజీ కారణంగా దానికి ఆనుకుని ఉన్న నివాసాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. దానిపై ఎటువంటి క్లోజింగ్ సర్క్యూట్స్ లేని కారణంగా దాని నుంచి వచ్చే దుర్వాసన స్థానిక ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉందని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆ డ్రైనేజీపై ఇప్పటికే ఫ్యాబ్రికేషన్ పనులు చేయడం జరిగిందని, దుర్వాసన రాకుండా పూర్తిగా కప్పబడే విధంగా జి ఐ షీట్ ఏర్పాటు చేసేందుకు రూ. 65 లక్షలతో పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. జీ ఐ షీట్ అనేది శాశ్వత పరిష్కారం కాదని, సిల్టు తీసుకునే విధంగా పూర్తిగా కాంక్రీట్ స్ట్రక్చర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. పుష్కరాల సమయానికి శాశ్వత పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. నగరంలో ఎక్కడికక్కడ ప్రజలకు అవసరమైన పనులు చేయడం జరుగుతోందన్నారు. నగరంలో నిత్యం శానిటేషన్ నిర్వహణ చేపట్టేలా%ౌ% అలాగే డ్రైనేజీల్లో ఎప్పటికప్పుడు సిల్టు తీసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కేవలం ప్రజలకు ఉపయోగపడే పనులపైనే తమ కూటమి ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టిన వెంటనే నగరంలోని రోడ్లపై ప్రతి చిన్న గుంతను పూడ్చే కార్యక్రమాన్ని త్వరలోనే చేపట్టడం జరుగుతుందన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# రైతులు ఆందోళన చెందవద్దు...

## రాష్ట్రంలో ఎరువులు సరిపడా నిల్వలు ఉన్నాయి

- అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం
- వారం రోజుల్లో మరింత యూరియా రాష్ట్రానికి చేరుకోనుందని వెల్లడించి నమంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి, ఎల్లో సింగం న్యూస్

రాష్ట్రంలో ఎరువులు ఎటువంటి కొరత లేకుండా అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టంచేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. విజయవాడలోని క్యాంప్ ఆఫీస్ లో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం యూరియా, డీఏపి, పొటాష్, కాంప్లెక్స్ ఎరువులు సహా అన్నిరకాల ఎరువులు సరిపడా నిల్వలుగా ఉన్నాయని తెలిపారు. జిల్లా వారీగా ఎరువుల నిల్వలను పరిశీలిస్తూ, కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులతో ప్రతిరోజూ సమీక్షలు జరుగుతున్నాయని అన్నారు. మార్కెట్‌లో ఎరువుల కొరత లేకుండా, రైతుల అవసరాలకు అనుగుణంగా సరఫరాలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ఒక్క రైతు కూడా ఇబ్బందులు పడకుండా చూడటమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే రైతుల సమస్యల పరిష్కారం మా మొదటి కర్తవ్యం అని మంత్రి స్పష్టం చేశారు. ఎరువుల కొరత పేరుతో రైతులను మోసం చేయాలనుకునే డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించేలా జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులు24గంటలు పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని సహకార సంస్థలు, రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ వ్యాపారుల వద్ద 82,054 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. వివిధ పోర్టుల నుండి మరియు తయారీ సంస్థల నుండి 29,236, మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలకు రవాణా దశలో ఉందన్నారు. 1,06,412 మెట్రిక్ టన్నుల యూరియా పలు పోర్టులు, తయారీ సంస్థల ద్వారా రాష్ట్రానికి సెప్టెంబర్ నెలాఖరకు చేరుకుంటాయని అన్నారు. రైతుల అవసరాలను గుర్తించిన కేంద్రం గురువారం రాష్ట్రానికి మరో 24,894 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించారని, ఈనెల 15 తేదీ నుండి 22వ తేదీ లోపు విశాఖపట్నం పోర్టుకు యూరియా చేరుకుంటుందని తెలిపారు. ఈ యూరియా నిల్వలతో కరీఫ్ సీజన్ కు సరిపడా యూరియా అందరికూరియా నిల్వలతో కరీఫ్ సీజన్ కు సరిపడా



యూరియా అందరికి ి లభిస్తుందని, రాష్ట్రంలో ఎక్కడా కూడా యూరయా లభిస్తుందని, రాష్ట్రంలో ఎక్కడా కూడా అనే మాట వినిపించదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు చొరవ ఫలితమే ఈ కేటాయింపు అని అన్నారు. వైసీపీ హయాంలో ఎరువుల కొరత రైతుల ఆందోళనలు తప్పితే రైతు సంక్షేమాన్ని మరిచారని మండిపడ్డారు. రైతు కష్టాన్ని అర్థం చేసుకున్న ఏకైక నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. కేంద్రం సహకారానికి రాష్ట్ర ప్రజల తరఫున మంత్రి అచ్చెన్న కృతజ్ఞతలు తెలియజేశారు.

## రికార్డ్ స్థాయిలో సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిస్తున్నాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

- 79మందికి రూ.79లక్షల సీఎంఆర్ ఎఫ్ చెక్కులు అందజేత
- ఇప్పటికే రూ.2.60కోట్ల రూపాయల సీఎంఆర్ఎఫ్ కింద సాయం చేశాం
- ఇందులో ముస్లిం మైనార్టీలు సగం మంది కంటే ఎక్కువ ఉన్నారు.. దగ్గుపాటి

అనంతపురం ఎల్లో సింగం న్యూస్

ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలో రికార్డు స్థాయిలో సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిస్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం రోజు ఎమ్మెల్యే దగ్గుపాటి పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. మొత్తం 79 మందికి 79 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. లబ్ధిదారులందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు. చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం వంటి వెనుకబడిన ప్రాంతంలో పేద ప్రజలు ఎక్కువగా ఉన్నారన్నారు. ఆరోగ్యం విషయంలో డబ్బు ఖర్చు చేసుకోలేని పరిస్థితి ఉందన్నారు. అందుకే చంద్రబాబు 2024 లో ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి అనంతపురాన్ని ప్రత్యేక దృష్టితో చూస్తున్నారని అన్నారు. తాము అడిగిన వెంటనే ఏ సాయం అయినా చేస్తున్నారని చెప్పారు. సీఎంఆర్ఎఫ్ విషయంలో ప్రతి ఫైల్ కు వెంటనే అమోద ముద్ర వేస్తున్నారన్నారు. ఇప్పటివరకు 2కోట్ల 60 లక్షల రూపాయల మేర సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిందన్నారు. ఇందులో ఎక్కువగా ముస్లిం మైనార్టీలకే సాయం అందినట్లు



చెప్పారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఇంత పెద్దన ఇంత పెద్ద ఎత్తున సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు రుణపడి ఉంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## నిరుపేద రజక కుటుంబానికి అండగా ఆదిత్య ఆర్థిక సహాయం

ముదినేపల్లి ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి

నిరుపేద రజక కుటుంబానికి అండగా ఆదిత్య ఆర్థిక సహాయం తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి తనయుడు ఆదిత్య చౌదరి పెదపాలపర్రు గ్రామంలో నిరుపేద రజక కుటుంబానికి చెందిన వికలాగుడైన జుజ్జువరపు సుబ్రహ్మణ్యం తల్లి అరుణ కుమారి ఈ నెల 2వ తారీకు మరణించిన సందర్భంగా పెద్దఖర్మ చేసుకొనేందుకు ముదినేపల్లి మండలాధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి,వారితనయుడు ఆదిత్య చౌదరి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు,గ్రామ సర్పంచ్ గంటా రాకేష్ కుమార్ 50 కిలోల బియ్యం బస్తాలు పెద్దఖర్మ నిమిత్తం అందచేశారు.గంటా రాకేష్ కుమార్ మాట్లాడుతూ వికలాంగుడైన సుబ్రహ్మణ్యం కి గత కొన్ని సంవత్సరాలుక్రిందట తండ్రి మరణించాడని,తల్లి తనని కంటికి రెప్పలా చూసుకుంటోందని అనారోగ్యం తో అకాల మరణానికి చింతిస్తూన్నామని సానుభూతి ని తెలియచేస్తూ బాదని వ్యక్తపరిచారు. సుబ్రహ్మణ్యం,అతని బంధువులు పెద్దఖర్మ కి సహాయం



చేసినందుకు కృతజ్ఞతలు తెలియచేసారు ఈ కార్యక్రమం లో సొసైటీ బ్యాంకు డైరెక్టర్ పల్లపోతు ప్రసాద్,గన్నమనేని శివ,కోడూరు వీరయ్య,వార్డ్ మెంబర్ కోడూరు శ్రీనివాసరావు,గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ గా బోలెం నాగమణి ప్రమాణస్వీకారం

చల్లపల్లి: ఎల్లో సింగం న్యూస్

చల్లపల్లి : స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ డైరెక్టరుగా నియమితులైన చల్లపల్లి మాజీ వైస్ ఎంపీపీ బోలెం నాగమణిశుక్రవారం విజయవాడలో ప్రమాణస్వీకారంచేశారు. విజయ వాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కార్పోరేషన్‌డైరెక్టర్ల ప్రమాణస్వీకారం జరిగింది.విజయ వాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కార్పోరేషన్‌డైరెక్టర్ల ప్రమాణస్వీకారం జరిగింది.విజయ వాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కార్పోరేషన్‌డైరెక్టర్ల ప్రమాణస్వీకారం జరిగింది. రాష్ట్ర మున్సిల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాంల సమక్షంలో నాగమణి ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఆమెను మంత్రి, చైర్మన్లు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందచేశారు. ప్రమాణస్వీకారం అనంతరం బోర్డు



సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిని నాగమణి.. బోలెం రామారావు దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు.

# రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద సాయం

## సీఎం సహాయనిధి నుంచి 36 మందికి రూ.19,55,885 ల చెక్కులు అందజేత..ఎమ్మెల్యే బేబినాయన

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-** బొబ్బిలి నియోజకవర్గంలో కొంతమంది ప్రజలు ఆరోగ్య సమస్యలు మరియు వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా సీఎం సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషిచేసి రూ.19,55,885 ల ను సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మె ల్యే బేబినాయన శుక్రవారం బొబ్బిలి కోటలో 36 మంది లబ్ధిదారులకు అంద జేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ బొబ్బిలి నియోజకవర్గ ప్రజల ఆరోగ్యాలకు కూటమి ప్రభుత్వం చేయూతనంది స్తుందని, వివిధరకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుంద ని అన్నారు.కూటమి ప్రభుత్వములో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులు పడకూడ దనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి కూటమి ప్రభుత్వములో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులు పడకూడ దనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంటికి పెద్ద కొడుకువలె బాధ్యత తీసుకుని, ప్రతి ఒక్కరికీ అండగా నిలిస్తూ, ప్రజా సంక్షే మ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బేబినాయన స్పష్టం చేశారు.ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుంద ని అన్నారు.కూటమి ప్రభుత్వములో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులు పడకూడ దనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంటికి పెద్ద కొడుకువలె బాధ్యత తీసుకుని, ప్రతి ఒక్కరికీ అండగా నిలిస్తూ, ప్రజా సంక్షే మ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బేబినాయన స్పష్టం చేశారు. అందుకే చంద్రబాబు నాయుడు 2024 లో ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి బొబ్బిలిని ప్రత్యేక దృష్టితో చూస్తున్నార ని అన్నారు.తాము అడిగిన వెంటనే ఏ సాయం అయినా చేస్తున్నారని చెప్పా రు. సీఎం సహాయనిధి విషయంలో ప్రతి ఫైల్ కు వెంటనే ఆమోదముద్ర వేస్తున్నా రన్నారు.అలాగే మాజీ ఎమ్మెల్యే శంబం గి వెంకట చిన అప్పలనాయుడు మూడు మార్లు ఎమ్మెల్యేగా పనిచేసినా కూడా తీసుకురానంత సీఎం రిలీఫ్ ఫం డ్ తాను సంవత్సర కాలంలో తెచ్చాన ని ఎమ్మెల్యే బేబినాయన గుర్తుచేశారు. ఇది ఎవరినీ నొప్పించాలనో లేక తన గొప్పకోసమో చెప్తున్న మాటలు కాదని, ప్రజలకు సహాయం చేయాలనే ఆకాంక్ష నాయకులకు ఉండాలని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. సీఎం సహాయ నిధి చెక్కులను అందుకున్న 36 మంది లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు మరియు ఎమ్మెల్యే బేబినాయన కు కృతజ్ఞతలు తెలియజే శారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు తదిత రులు పాల్గొన్నారు..










# నాన్ ట్రైబల్స్ మరియు అధికారులు పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

- ఎల్ టి ఆర్ కేసులు కొనసాగుతున్న వాటికి కూడా ఎలా పరిహారం చెల్లించారు?
- కబ్జాదారులకు పరిహారం వేగంగా చెల్లించారు! మరి అన్ని ఆధారాలు న్నా ఆదివాసులను ఎందుకు సంవత్సరాలు తరబడి తిప్పించు కుంటున్నారు?
- దేవీపట్నం మండలంలో కోట్ల రూపాయల పోలవరం ప్యాకేజీ దండుకొన్న వారిపై క్రిమినల్ కేసులు వేయాలి, ప్రభుత్వ ధనం దుర్వినియోగంపై CBCID తో విచారణ జరపాలి...
- ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్



**దేవిపట్నం సెప్టెంబర్ 12 (ఎల్లో సింగం ప్రతినిధి):** ఆదివాసి సంక్షేమ పరిషత్ బృందం దేవీపట్నం మండలం లో పర్యటించి ఇందుకూరు గ్రామంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఆదివాసి నిర్వాసితుల నుండి పలు సమస్యల స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ దేవీపట్నం మండలంలో నాన్ ట్రైబల్స్ కు, అవినీతి అధికారులకు పోలవరం ప్రాజెక్టు వరంగా, ఆదివాసులకు శాపం గా మారిందని , అసలైన స్థానిక ఆదివాసి నిర్వాసితు ల్యాండ్ టు ల్యాండ్ కోసం లేదా కనీసం పరిహారమైన చెల్లించాలని దాదాపు పది సంవత్సరాలు పై నుండి అధికారుల చుట్టూ కార్యాలయం చుట్టూ తిరుగుతూ అలసిపోయారని, కానీ ప్రభుత్వ, బంజర, గాయాల భూములు , మరియు కొంతమంది ఆదివాసి భూములను కబ్జా చేసిన నాన్ ట్రైబల్స్ మాత్రం గుట్టు చప్పుడు కాకుండా కోట్ల రూపాయల పరిహారాన్ని దోచుకున్నారని దీనికి గతంలో పనిచేసిన చాలామంది రెవిన్యూ మరియు ఉన్నత అధికారులు కమిషన్ కోసం కక్కుర్తి పడి ప్రభుత్వ ధనాన్ని ఎటువంటి అర్హత లేని నాన్ ట్రైబల్స్ కు దోచి పెట్టారని ఆయన మండిపడ్డారు. మరోపక్క ఆదివాసీలు 2013 భూ సేకరణ అవార్డు జరిగిన జరిగిన అప్పటినుండి వారికి జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలని అధికారులు చుట్టూ నేటికీ తిరుగుతున్న వాళ్ల సమస్యలు పరిష్కారం కాలేదని ఎందుకంటే వాళ్లు అధికారులకు కమిషన్ ఇచ్చుకునే పరిస్థితిలో లేరు కాబట్టి వాళ్లకి పనులు జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎమ్మార్వోలను కలిస్తే ఎమ్మార్వో విఆర్వోలుకు అప్పజెప్పితే వీఆర్వోలు సర్వేలకు చెప్పాలని, మళ్లీ సర్వేర్లు వీఆర్వోలు దగ్గరకెళ్లాలని వీఆర్వోలు మాకు సంబంధం లేదని ఇలా తప్పించుకుంటూ కాలయాపన చేశారని, ఇలా ఆదివాసులు తమ సమస్యలు పరిష్కారం కోసం స్థానిక రెవెన్యూ అధికారుల నుండి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులకు, సబ్ కలెక్టర్లకు,జిల్లా కలెక్టర్లకు, ధవలేశ్వరం %హవీజ% కార్యాలయం చుట్టూ గడిచిన పది సంవత్సరాల్లో ఎంతోమందికి దరఖాస్తులు పెట్టి పెట్టి అలసిపోయారే తప్ప నేటికీ వారి సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన ఆవేదనపరిచారు. పరిహారం సమయంలో ఆదివాసి భూముల్లో ఉన్న టేకు చెట్లకు ఇతర చెట్లకు ఫారెస్ట్ అధికారులు ఎన్వోసీలు ఇవ్వకపోవడంతో నేటికీ ఆదివాసులకు వాటికి సంబంధించిన పరిహారం అందలేదని, కానీ నాన్ ట్రైబల్స్ కు మాత్రం ఫారెస్ట్ అధికారులు ఎలా %ఛీూజ% లు ఇచ్చారో తెలపాలని ఆయన ప్రశ్నించారు. మరోపక్క %ూ౹౯ా% కేసులు కొనసాగుతున్న వాటికి ఎటువంటి జడ్జిమెంట్ లేకపోయినా పోలవరం ప్యాకేజీ నాన్ ట్రైబల్స్ కి జారీ చేశారని ఇది ఎలా సాధ్యమో అర్థం కావట్లేదని ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు. దేవీపట్నం మండలంలో కోట్ల రూపాయల దండుకున్న నాన్ ట్రైబల్స్ చిట్టా వారికి సహకరించిన అధికారుల చిట్టా పూర్తి ఆధారాలతోటి తమ వద్ద ఉన్నాయని ప్రభుత్వం వెంటనే దీనిపై సిబిసిఐడి తో దర్యాప్తు జరిపి ప్యాకేజీ పేరుతో కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని దోచుకున్న నాన్ నాన్ ట్రైబల్స్ పై అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోలవరం ప్యాకేజి పై జరుగుతున్న అవకతవకలపై, ఆదివాసీలకు జరిగిన అన్యాయంపై ఆదివాసుల సమస్యలు పరిష్కారానికి ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉద్యమాన్ని దశలవారీగా కొనసాగింపు చేస్తుంది అని ఆయన హెచ్చరించారు. ఇదే సందర్భంలో రంపచోడవరం ఎస్ డి సి ఎల్ టి ఆర్ కార్యాలయాన్ని ముట్టడింపు కార్యక్రమం కూడా ఉంటుందని దీనికి ఆదివాసీలందరూ తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. పోలవరం ప్రాజెక్టు పరిహారం విషయంలో ఆదివాసులకు జరిగిన అన్యాయంపై ఆదివాసి సంక్షేమ పరిషత్ పూర్తి అండగా ఉండి ఉద్యమం చేస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. కోట్ల రూపాయల దండుకున్న భూ బకాసురులపై చర్యలు తీసుకునే వరకు సంక్షేమ పరిషత్ వదిలిపెట్టబోదని ఆయన హెచ్చరించారు. ఆదివాసి నిర్వాసితులకు జరిగిన అన్యాయంపై చర్యలు తీసుకోవాలని స్థానిక ఆదివాసి ఎమ్మెల్యే యొక్క ఆదేశాలను కూడా దేవీపట్నం మండలం రెవెన్యూ అధికారులు పాటించగ పాగ ఎమ్మెల్యేను కలిసిన నిర్వాసితులు ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్తే మీకు ఎమ్మెల్యే న్యాయం చేస్తదా అంటూ ఎటకారంగా మాట్లాడిన రెవెన్యూ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు కింద నిర్వాసితులై నేటికీ న్యాయం జరగని ఆదివాసుల కు న్యాయం జరిగే విధంగా స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి మిర్యాల శిరీష దేవి కృషి చేయాలని, అధికారులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఆదివాసులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అంతేకాక తప్పుడు మార్గంలో ప్రభుత్వాన్ని మోసం చేసి నాన్ ట్రైబల్స్ ఇప్పటివరకు దండుకున్న ప్రభుత్వ ధోనాన్ని రికవరీ చేయాలని, అలాగే కొత్తగా ప్యాకేజీ ఇవ్వాల్సిన నాన్ ట్రైబల్స్ ఉంటే వారికి నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు డివిజన్ కోఆర్డినేటర్ పితా ప్రసాద్, నాయకులు యాలగడ్డ నాగేశ్వరరావు, నిర్వాసితులు ముర్ల నాగమణి, పెద్దిరెడ్డి, జీడి పోచివేని, కోసు సోమన్న ధర, తాటి రామన్న దొర, సూరన్న దొర, వీరభద్ర రెడ్డి, కొమరం లచ్చన్న దొర తదితరులు పాల్గొన్నారు.

# పలుపత్ర ఉండగా రసయనాలు దండుగ ...

## డివిజనల్ ఏడీ మధుసూదనరావు

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-** బొబ్బిలి మండలం జగన్నాధపురం గ్రా మంలో డివిజనల్ వ్యవసాయ శాఖ ఏడీ మధుసూదనరావు ఆధ్వర్యంలో శు క్రవారం 600 లీటర్ల పలు పత్ర ద్రావ ణం తయారు చేయడం జరిగింది. వాటి ఉపయోగాలను మాస్టర్ ట్రైయినర్ శ్రీను, అగ్రికల్చర్ అసిస్టెంట్ తెంటు స్వర్ణ లు మాట్లాడుతూ రసయనాలు లేని ఆహారం తినడం వలన ఆరోగ్యం బాగుంటుందని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ కషాయాల గురించి ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి ఉరిటి శంకర్రావు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్ ఛార్జ్ సూర్యలక్ష్మి , రైతులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in